18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 16 మార్చి 2025 | పేజీలు 11

## తుడా నిధులతో సత్యవేడు అభివృద్ధి పనులను చేపట్టండి

**ఎమ్మెల్యే ఆదిమూలం**

**అభివృద్ధి పనులను పరిశీలించిన తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) పరిధిలోని సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి చేపట్టాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్యను కోరారు. శనివారం సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే ఆదిమూలం, తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, అధికారులతో కలసి పరిశీలించారు. పిచ్చాటూరు మండలం ఆరనియార్ ప్రాజెక్టు వద్ద జరుగుతున్న లైట్‌హౌస్ పనులను, సత్యవేడులోని ఎన్.టి.ఆర్. పార్కు, నెల్లూరు వద్ద గల లే అవుట్‌ను, వరదయ్యపాలెం వద్ద కాజ్‌వేను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన నియోజకవర్గమైన సత్యవేడు అభివృద్ధికి తుడా నుండి నిధులు వెచ్చించాలన్నారు. ముఖ్యంగా ప్రజలకు

మిగతా 2లో



## సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలయ్యేలా

# అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు పారదర్శకంగా పక్కాగా అమలు అయ్యేలా, జిల్లా జీఎస్డీపీ అభివృద్ధి లక్ష్య సాధనకు అందరూ అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, తిరుపతి జిల్లాలో పారిశ్రామిక, పర్యాటక, ఆతిథ్య రంగం వంటి పలు రంగాలలో విస్తృత అవకాశాలు కలిగి జీఎస్డీపీ వృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నాయని సెక్రటరీ పాఠశాల, ఉన్నత విద్యా శాఖ, జిల్లా ఇంచార్జి అధికారి కోన శశిధర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్, మునిసిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో, ఆర్డీఓలతో సమీక్షా సమావేశం నిర్వహించి తిరుపతి జిల్లా నందలి అమలు అవుతున్న ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు పథకాల అమలుపై జిల్లా సమీక్ష సమావేశాన్ని నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. కోన శశిధర్ జిల్లా ఇన్చార్జి అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధా న్యత కార్యక్రమాలు, పథకాలు అమలు తీరు పక్కాగా ఉండేలా సలహాలు సూచనలు ఇస్తూ పర్యవేక్షించి పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందేలా చూడడం జిల్లా ఇన్చార్జి అధి కారిగా తన రోల్ ఉంటుందని, జిల్లా కలెక్టర్ నేతృ త్వంలో జిల్లాలో పూర్తి స్థాయిలో అన్ని కార్యక్రమాలు అమలు ఉంటుందని తెలిపారు. సీనియర్ డైరెక్టర్ కమిషనర్ సెక్రటరీ స్థాయి అధికారులను రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక జిల్లా ఇన్చార్జి అధికారిని నియమించడం జరిగిందని అలాగే సీనియర్ మోస్ట్ అధికారి అయిన స్పెషల్ సిఎస్ స్థాయి అధికారులను ఐదారు జిల్లాలకు ఒకరిని జోనల్ ఇన్చార్జి అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం మంచి ఆలోచనలతో నియమించిందని

మిగతా 8లో

**తిరుపతి జిల్లాలో పారిశ్రామిక, పర్యాటక, ఆతిథ్య రంగం వంటి పలు రంగాలలో విస్తృత అవకాశాలు కలిగి జీఎస్డీపీ వృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నాయి**

**సెక్రటరీ పాఠశాల, ఉన్నత విద్యా శాఖ, జిల్లా ఇంచార్జి అధికారి కోన శశిధర్**

**మన రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాల పారదర్శక అమలుకు, జీఎస్డీపీ వృద్ధికి అన్ని శాఖలు సమష్టిగా కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

## వైసీపీ నాయకుని చేతిలో...

# టీడీపీ కార్యకర్త హత్య..!

**ఆసుపత్రి ఎదుట టీడీపీ నాయకుల ధర్నా**

**సీఐ, కానిస్టేబుల్ సస్పెండ్ : డీఎస్పీ**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చంద్రమాకుల పల్లి పంచాయతీ కృష్ణాపురంకు చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ హత్య గురైన సంఘటన శనివారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే స్థానికుల కథనం మేరకు గ్రామంలోని రామకృష్ణ(55)కు వెంకటరమణాకు మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని రామకృష్ణ, అతని కుమారుడు సురేష్ శనివారం రోడ్డుపై వెళుతుండగా వెంకటరమణ కత్తితో దాడి చేశాడని గాయ పడిన రామకృష్ణ, సురేష్‌లను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం రామకృష్ణను తిరుపతికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మరణించాడని ప్రస్తుతం సురేష్ మదనపల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు అలాగే టిడిపి కార్యకర్త అయిన రామకృష్ణ గతంలో కొన్ని రోజులకు ముందు తనమీద తన కుటుంబ సభ్యుల మీద వైఎస్ఆర్‌సీపీ నాయకులైన గణపతి, మహేష్, వెంకటరమణ, త్రీలోక్‌లు ఇప్పటికే నాలుగు సార్లు నా మీద దాడి చేశారని ఈమధ్య నా పొలానికి ట్రాక్టర్‌తో మట్టి తోలుకుంటుంటే ఈ దావులో పోవద్దు ఆ దోవలో పోవద్దని ట్రాక్టర్ డ్రైవర్‌ని కూడా కొట్టారని, చంద్రబాబు నాయుడు గెలిచినప్పుడు టపాసులు కాల్చి కేక్‌కట్ చేసుకుంటే స్కూటర్లులో వచ్చి కేకులు గుద్దుకుని వెళ్లి నా భార్య కాలు



మిగతా 8లో



నిద్రపోతున్న టాస్క్ ఫోర్స్ బృందం

## స్వర్ణముఖి నదిలో ఇసుకను తోడేస్తున్న అక్రమార్కులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి మండలంలో రామిరెడ్డిపల్లి పంచాయతీలో ఇసుక అక్రమార్కులు మమ్మల్ని అడిగేది ఎవడంటూ రెచ్చి పోతూ తెల్లవారు జామున స్వర్ణముఖినదిలోని ఇసుకను జెసిబిలతో ఇష్టం వచ్చినట్లు తూట్లు పొడుస్తూఇసుకను దోసుకెళ్తున్నవైనం. నామ మాత్రపు దాడులే తప్ప అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో మండలంలో నిద్రపోతున్న టాస్క్ ఫోర్స్ బృందం, అధికార యంత్రాంగం. వేసవి సమీపిస్తుండడంతో నీటి ఎద్దడి తప్పదంటూ ఆవేదన చెందుతున్న రైతులు. మండలంలో ఇసుక, గ్రావెల్‌ను

మిగతా 2లో



**రంజాన్ వేళలు**

| | |
|---|---|
| ఇఫ్తార్ | : 6.24 (ఆదివారం) |
| సెహరి | : 5.04 (సోమవారం) |

## అంజూరు తారక శ్రీనివాసులు వివాహ మహోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు 27వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి వైఎస్ఆర్సిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కంట ఉదయ్ కుమార్, ఉత్తరాది శరవణ కుమార్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ జయశ్యామ్, కళ్యాణ్, మహేష్, కార్తీక్, సుధీర్, ప్రసాద్, ఈశ్వర్ సాయి పాల్గొన్నారు.



## విద్యార్థులకు బహుమతులు అందచేత

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్య నాయుడు ఆధ్వర్యంలో గత సంవత్సరం 10వ తరగతి ఉత్తీర్ణులైె పాఠశాలలో అధిక మార్కులు సాధించిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పోటీపడి చదివి మంచి మార్కులు సాధించిన వారికి తమ వంతు సహాయం అందజేస్తానని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు తెలిపారు. పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులను వెంటనే సమకూరుస్తానన్నారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ప్రతి ఒక్కరికి పోటీ తత్వం కలిగి ఉండాలని అప్పుడే మంచి మార్కులు సాధించడానికి సాధ్యమవుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కమ్మ తిమ్మపల్లి హైస్కూల్ నందు ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు మొదటి స్థానం, రెండవ స్థానం సాధించిన వారికి బహుమతి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాపను కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన ఎస్ఐ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రూరల్ పరిధిలోని తప్పి పోయిన బాలికను రూరల్ ఎస్ఐ మనోజ్‌కుమార్ కుటుంబ సభ్యుల వద్ద చేర్చారు. శనివారం పాఠశాల వదిలిన సమయంలో ఇందిరమ్మ కాలనీ వద్ద రహదారిపై ఏడుస్తూ కుర్చుని ఉన్న విషయం పోలీసులు సమాచారం ఇచ్చారు. దీంతదో రూరల్ ఎస్ఐ పాప వివరాలు తెలుసుకొని పాపని వారి కుటుంబ సభ్యుల అయినా బాబాయి, చిన్నమ్మ అయినా వెంకటేశు, లక్ష్మీప్రసన్నలతో దిగువ వీరారెడ్డిపల్లి హరిజనవాడలో ఉన్న వారి వద్దకు చేర్చారు. సకాలంలో పాపని వారి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన ఎస్ఐ మనోజ్ కుమార్‌ను, వారి సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందించారు.



## రాయలపేటలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను పెద్ద పంజాణి మండలంలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. రాయలపేటలో సర్పంచ్ అరుణ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పెద్దపంజాణి మండల ఎంపిపి రెడ్డప్ప పాల్గొన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం ప్లాస్టిక్ రహిత పంచాయతీ కోసం గ్రామ సభ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బందికి రాయలపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.సర్దాజ్ ప్రత్యేకంగా వైద్య పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు విద్యార్థి దశ నుండే స్వచ్ఛత కార్యక్రమాల గురించి అవగాహన కలుగజేయాలని ఉద్దేశంతో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల వద్దకు విద్యార్థులను తీసుకువెళ్లి వారికి అవగాహన కలిగించామని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ, పంచాయతీ విస్తరణ అధికారి శారదాదేవి తెలిపారు. ప్రతి ఒక్కరు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో పాల్గొని, పారిశుధ్య నిర్వహణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



## విద్యార్థులకు అభినందనలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు. రెండవ పట్టణ పరిధిఁలని సర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్‌మీడియం పాఠశాల విద్యార్థిని విద్యార్థ/లు 35 మంది పాల్గొని, 20 బంగారు పతకాలు, 15 కాంస్య పతకాలు సాధించారు. దీనికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పథకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు సరైనటువంటి శిక్షణ ఇచ్చి వారికి పథకాలు రావడానికి దోహద పడిన కరాటే గురువులు ఇబ్రహీం, నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.నవకోటి నాయుడు, పాఠశాల డీన్ సి.డి.సునీల్ రాజు, పాఠశాల అకాడమీ కోఆర్డినేటర్ కె.హరి కృష్ణ, పాఠశాల ప్రైమరీ ఇన్చార్జి సి.సింధు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# తుడా నిధులతో సత్యవేడు అభివృద్ధి పనులను చేపట్టండి

(మొదటిపేజీ తరువాయి)

ఎంతో ముఖ్యమైన వాటిని పూర్తి చేయాలన్నారు. ఎన్టీఆర్ పార్కుల్లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి, ఆహ్లాదకరమైన వ్యాతావరణాన్ని కల్పించాలన్నారు. లేఅవుట్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వరదయ్యపాలెం ప్రజలకు ఇబ్బందిగా మారిన కాజ్‌వే నిర్మాణానికి సహకరించాలని కోరారు. పార్కుల్లో వాకింగ్‌టాక్ ఏర్పాటు చేసి వసతులు కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై పరిశీలన నిధుల సర్దుబాటు బట్టి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. తుడాకు ఆదాయ మార్గాలను అన్వేషించాల న్నారు. సురుటుపల్లి శ్రీపల్లి కొండేశ్వర స్వామిని ఎమ్మెల్యే, ఉపాధ్యక్షులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణా రెడ్డి, సి.పి.ఓ. దేవి కుమారి, ఈ.ఈ. రవీంద్ర, ఉద్యానవన శాఖాధికారి మాలతి, పలువురు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# స్వర్ణముఖి నదిలో ఇసుకను తోడేస్తున్న అక్రమార్కులు

(మొదటిపేజీ తరువాయి)

అక్రమ రవాణాను అరికట్టడం కోసం అధికారులు కమిటీ వేసినా ఫలితం శూన్యంగా తయారవుతున్నది. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా అరికట్టాలంటే స్థానిక నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేస్తే ఇసుక, గ్రావెల్‌తో పాటు ప్రభుత్వ భూములను కూడా కాపాడు కోవచ్చని స్థానికులు కోరుతున్నారు. వీటిని కాపాడడం కోసం అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు అధికారులు ఎలాంటి వారిని నియమిస్తారో లేక గాలికివదిలేస్తారో వేచి చూడాల్సినదే..?



## స్వర్ణాంధ్ర, స్వచ్ఛ దివాస్‌లో యువత భాగస్వామ్యం కావాలి

### మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో యువత భాగస్వామ్యం కావాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం నాయుడుపేట మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా మాట్లాడారు. పట్టణంలోని వ్యాపారులు, ప్రజలు ప్లాస్టిక్ నిషేధించేందుకు సహకరించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్

**గూడూరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘం పరిధిలోని పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ను అమ్మకాలు చేయవద్దని వ్యాపారులకు సూచించారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ మోడీ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో నడుస్తుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు స్వచ్ఛందంగా ఆపివేయాలని అన్నారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించి, పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఎస్పి గీతా కుమారి, టీడీపీ నాయకులు శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, రహీం, వాటంబేడు శివకుమార్, మయూరి శ్యాం యాదవ్, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




# వైభవంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

**సూళ్ళూరుపేట, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేట మండల పరిధిలోని మంగళంపాడు గ్రామంలో వెలసి ఉన్న పురాతన దేవాలయాలలో ఒకటిగా పేరు గాంచిన సౌందర్యవల్లి రుక్మిణి సత్యభామ గోదా సామెత వేణుగోపాల స్వామి ఆలయంలో ఈ నెల 7వ తేదీ నుండి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవముగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా శనివారం రథోత్సవం ను ఘనంగా జరిపించారు. రుక్మిణి సత్యభామ సమేతంగా వేణుగోపాల స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకారాలు చేసి రథములో కొలువుతీర్చి వేదపండితులు పూజలు చేశారు,అనంతరం అశేష భక్తుల నడుమ భక్తులు రథాన్ని లాగుతూ హరినామ స్మరణలు చేస్తూ,గోవిందా నామాలు పలుకుతూ గ్రామంలో ఘనంగా రథోత్సవం వేడుకలను జరిపించారు.వంశపారంపర్య ధర్మకర్తలు కిడాంబి గోపాలకృష్ణ, కిడాంబి శ్రీనివాస రామానుజం సహకారాలతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు.





## గడ్డివామి దగ్ధం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గునపాడుకు చెందిన నన్నెమాల వెంకటేశ్వర్లు గడ్డివామి శనివారం దగ్ధమైంది. స్థానికుల కథనం మేరకు శనివారం మధ్యాహ్నం గడ్డి వాముకి నిప్పంటుకుని దట్టమైన పొగలు అల్లుకుని, మంటలు చెలరేగాయి. ఆకతాయిల పనిగా అనుమానం వ్యక్తం చేసిన స్థానికులు కొందరు కోట అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందజేయడంతో సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దగ్ధమైన గడ్డివామి పరిసర ప్రాంతాల్లో పూరి గుడిసెలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వేసవి దృష్ట్యా అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం తెలియజేయాలని సిబ్బందికి కోరారు.

## ప్లాస్టిక్ భూతాన్ని కలిసి తరిమి కొడతాం

### డీపీఆర్సీ కో ఆర్డినేటర్ శిరీష

**వాకాడు మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ భూతాన్ని అందరం కలిసి తరిమి కొడదాం అని డీపీఆర్సీసి జిల్లా కోఆర్డినేటర్ శిరీష అన్నారు. శనివారం వాకాడు మండల పరిషత్ కార్యాలయం నుండి అశోక పిల్లర్ సెంటర్ వరకు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భవిష్యత్తులో ప్లాస్టిక్ మరింత ప్రమాదకరంగా మారి పోతుందని, ఇప్పటి నుంచే ప్లాస్టిక్కు దూరంగా తరిమి వేయాలని సూచించారు. రోజు మనం వాడే పారేసి స్ట్రాలు, ప్లాస్టిక్, ప్లాస్టిక్ బ్యాగులు, సోడా సీసాలు, కప్పులు, ఫుడ్ ప్యాకేజీ కంటైనర్లు, ఇయర్ బర్డ్ విత్ ప్లాస్టిక్ స్టిక్స్, సిగరెట్ ఫిల్టర్స్ తదితర ప్లాస్టిక్ వస్తువులన్నీ ఈ జాబితాలోకి వస్తాయని ప్రతి ఒక్కరు గమనించి ప్లాస్టిక్ వస్తువులన్నీ నిషేధించాలని కోరారు.




తాసిల్దార్ రామయ్య మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర లాగా మనుషులుగా ఉండాలంటే ప్లాస్టిక్ ను వెంటనే నిషేధించాలని మన సొంతానికి గుడ్డ చంచినే వాడుకోవాలని మన ఊరును ప్లాస్టిక్ రహితంగా మారుద్దాం అని తాసిల్దార్ రామయ్య ప్రజలకు సూచించారు. ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యంలో అన్నింటికన్నా ముందుండేది నిత్య జీవితంలో మనం ఒకసారి వినియోగించి భార్య చెప్పే వస్తువులే అందుకే ఇప్పటి వరకు సుమారు 77 దేశాలలో కొన్ని పూర్తిగా, మరికొన్ని పాక్షికంగా నిషేధం విధించేయన్నారు. వాడి పారేసే, తాగి పారేసే ప్లాస్టిక్ గ్లాసు, తిని పడేసే ప్లాస్టిక్ ప్లేటు ఇలాంటివన్నీ రీసైకిల్ కాకుండా వందల ఏళ్ల వరకు భూమిపై అలానే ఉండిపోతాయని దీని ద్వార పొల్యూషన్ మరెన్నో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇప్పటినుంచి ప్లాస్టిక్ వస్తుందని నిషేధించాలని ప్రతి ఒక్కరికి ఎంపీడీవో శ్రీనివాసులు తెలియజేశారు. ఈ ర్యాలీలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమాంజలి, ఎంఈఓ నసీం అలీ, ఈ ఓ పి ఆర్ డి ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, సచివాలయ. వెలుగు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డా.నీలిమ ప్రియదర్శిని హాస్పిటల్ ప్రారంభం

### కడప రిమ్స్ సిఎస్ఆర్ఎంఓ డాక్టర్. ఎం.పెంచలయ్య

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు ఎదురుగా ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్ ఆదవరం నాగురయ్య ఆధ్వర్యంలో డాక్టర్ నీలిమ ప్రియదర్శిని, డాక్టర్ అనుదీప్‌లు నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ వి.నీలిమ ప్రియదర్శిని, ఈఎన్‌టి జనరల్ హాస్పిటల్‌ను శనివారం కడప రిమ్స్ సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ ఎం.పెంచలయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడారు. మహా నగరాలకు దీటుగా నాయుడుపేట పట్టణంలో యువ డాక్టర్లు ఇఎన్టి జనరల్ హాస్పిటల్‌ను ప్రారంభించడం సంతోషదాయకం అన్నారు. హాస్పిటల్‌కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం సేవలు అందించి, వారి మన్ననలు అందుకోవాలని సూచించారు. డాక్టర్ వి.నీలిమ ప్రియదర్శిని డాక్టర్ అనుదీప్‌లు మాట్లాడుతూ కడప రిమ్స్ సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ పెంచలయ్య సూచనలు సలహాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్ ఆదవరం నాగురయ్య, నాయుడుపేట రోటరీ క్లబ్ సభ్యులు నాగలాపురం రామ్మోహన్, సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## ఆలయంలో స్వచ్ఛ్ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర

**గూడూరు, మేజర్‌న్యూస్:** తమ్మినపట్నం గ్రామంలో వెలిసిన సీతాలక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామస్వామి వారి దేవస్థానంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం యువజన రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సతీష్ యాదవ్ తెలుగుదేశం మత్స్యశాఖ సీనియర్ నేత భక్తాని రామయ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి గిరికృష్ణ, ఆలయ అధికారి ప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా రేణుకా పరమేశ్వరి వార్షిక బ్రహ్మోత్సవాలు

### ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్ డాక్టర్ శిరీష దంపతులు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో భక్తిశ్రద్ధలతో రేణుకా పరమేశ్వరి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తుల ఉత్సాహం మధ్య శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో తిరుపతిలో మేయర్ డాక్టర్ శిరీష దంపతులు వైష్ణవి హాస్పిటల్ అధినేత డాక్టర్ మునిశేఖర్ ప్రత్యేకంగా హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మేయర్ దంపతులు ఆలయ అర్చకుల ఆశీర్వచనాల మధ్య నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల నమ్మకానికి సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఆధ్యాత్మికశోభను చాటిచెప్పే అంశాలని ఆమె పేర్కొన్నారు. అన్నదాన మహోత్సవంలో మేయర్ బ్రహ్మోత్సవాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మేయర్ శిరీష దంపతులు వైష్ణవి హాస్పిటల్ అధినేత డాక్టర్ మునిశేఖర్ స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వితరణ చేసి, ఈ మహత్తర సేవలో భాగమయ్యారు. వేలాది మంది భక్తులు ఈ అన్న ప్రసాదాలను స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, ఆలయ ప్రాంగణంలో సంగీత-భజన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తుల నిస్వార్థ సేవా భావానికి తిరుపతి నగరంలోని ఆధ్యాత్మికతకు ఇది మరో ఉదాహరణగా నిలిచారు. మేయర్ మాట్లాడుతూ తిరుపతి భక్తి మతసామరస్యానికి నిలయం అని ఇలాంటి ఉత్సవాలు సాంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లే మహోత్సవాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు మరింత మద్దతిస్తున్నట్లు తెలిపారు. రేణుకా పరమేశ్వరి అమ్మవారి కృపతో, శాంతి అభివృద్ధి భక్తి మార్గంలో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## తహ సునిసా బేగంకు సేవారత్న అవార్డు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఉయ్‌సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహ సునిసాబేగం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డంక్లబ్ ద్వారా ఆమె చేస్తున్న సేవలని గుర్తించి రోటరీ క్లబ్ వారు సేవారత్న అవార్డును మహిళల దినోత్సవ సందర్భంగా సత్కరించారు. తహస్సున్నిసాబేగం ఎంతోమంది మహిళలకి ఆదర్శమని తను చేస్తున్నా నిరంతర సేవలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని రోటరీ క్లబ్ వాళ్ళు ఆమె చేస్తున్న సేవలను కొనియాడారు. ఒక మహిళ అయి ఉండి కోవిడ్‌లో కూడా ఆమె సేవలు చేస్తున్నారని అలాగే అప్పటినుంచి ఇప్పటివరకు పేదవిద్యార్థుల కోసం నిరంతరంగా తన సేవలను అందిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈరోజు అలాంటి వారిని సేవారత్న అవార్డుతో బహుకరించడం ఇంకా తనని ప్రోత్సహించడానికి చిరుప్రయత్నమన్నారు. తహసుని సాబేగం మాట్లాడుతూ తమ సేవలను గుర్తించిన రోటరీ క్లబ్ వారికి, ముఖ్యంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడైన సోము రవికి, రోటరీ క్లబ్ వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, రోటరీ క్లబ్బు వాళ్లు పాల్గొన్నారు.

## రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవాలని డాట్ సెంటర్ లక్ష్మీ ప్రసన్న కోరారు. శనివారం వెదురుకుప్పంలో రైతులకు స్కిల్ ఆఫ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ రైతులు వారి యొక్క స్మార్ట్ ఫోన్లు ఉపయోగించే విధానాల గురించి, వివిధ రకాల యాప్ లు వాటిని ఉపయోగించే విధానాన్ని గురించి రైతులకు వివరించారు. ఈ విధానం ద్వారా రైతులు వారి స్మార్ట్ ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు మార్కెట్ ధరలను తెలుసుకోవడం, ఎన్‌పిఎస్ఎస్ యాప్ ద్వారా పంటల యొక్క చీడపీడలను గుర్తించి వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు తెలుసుకోవచ్చునని వివరించారు. కార్యక్రమంలో వెదురుకుప్పం వ్యవసాయ అధికారిని వనిత, ట్రైనర్ నదీమ్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## సుశీల్ డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి, మేజర్‌న్యూస్:** నీరసించి నిలిచిపోతే నిమిషం కూడా మనది అవదు. బ్రతకడం అంటే ఎదుటి వాళ్ళకి బతుకునివ్వడమని, చదువుకోవడమంటే ఇష్టం అలాగే ఇష్టంతో చదివి ఎన్నో లక్షలు సంపాదించే ఉద్యోగంలో స్థిరపడిన కూడా తన నాన్నలా ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో ఎన్నో సేవా కార్యక్రమాలు తిరుపతికి చెందిన సుశీల్ చేస్తున్నారు. తనకు నాన్నే సూర్యుడు కానీ నాన్న తన చిన్నతనంలోనే కాలమైనా అంధకారం అతని దగ్గర కి రాకుండా నాన్న ఆలోచనల్ని, ఆశయాల్ని నెరవార్చే దిశగా నాన్న చనిపోలేదు నాలోనే ఉండి నన్ను నడిపిస్తున్నా డనే ధైర్యంతో కష్టాన్ని తెలివిని నమ్ముకొని ముందడుగు వేశారు. నాన్న ఆశీస్సులు అలాగే ఎంతో మంది ప్రజలకు చేసిన మేలుకు ప్రతిగా, అతి చిన్న వయస్సులో భారత్ వర్చువల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారు సుశీల్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఇది మన నగరానికి దక్కిన గౌరవం. తల్లిదండ్రులు సంస్కారం, విలువలతో పిల్లల్ని పెంచితే సుశీల్ లాంటి వారవుతారన్నది నిరూపితమయ్యింది. సుశీల్ డాక్టరేట్‌ను అందుకున్న మరు క్షణం ఆయన దాన్ని తన నాన్నకు అంకితం చేశారు.


Bharath Virtual University for Peace and Education

Honorary Doctorate Award

D. Suseel

is awarded the degree of

Honorary Doctorate In Social Service

8th Day of March in the year of 2025



## “స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర” కార్యక్రమంలో ఎమ్మెల్యే గాలిభాను

**నగరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న “స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర” కార్యక్రమంలో భాగంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నగరి మున్సిపాలిటీ మార్కెట్ ప్రదేశం, ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతంలో మునిసిపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్త ఊడ్చారు.ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత కు ప్రాముఖ్యత ఇచ్చి,స్వచ్ఛాంధ్ర కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత హత్యను ఖండించిన ఎమ్మెల్యే అమర్

**-బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజకవర్గం పుంగనూరు మండలంలోని చంద్రమాకులపల్లి పంచాయతీ కృష్ణా పురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత రామ కృష్ణ హత్య చాలా దారుణమని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఖండించారు. కృష్ణాపురం గ్రామానికి చెందిన రామకృష్ణ, అతని కుమారుడు సురేష్‌ను అదే గ్రామా నికి చెందిన వైకాపా నాయకుడు, మాజీ వాలంటీర్ వెంకటరమణ రాజకీయ కక్షతో శనివారం ఉదయం వేట కొడవలితో దాడిచేయగా వారిరువురూ తీవ్రం గా గాయపడ్డారు. తీవ్ర గాయాలైన తండ్రి కొడుకులను స్థానికులు మదనపల్లె ఆస్పత్రికి తరలించారు. రామకృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో అతన్ని తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి చేరుకుని రామకృష్ణ మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మృతుని కుమారుడు సురేష్‌ను, వారి కుటుంబీకులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుం దని భరోసా కల్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ వైకాపా నేతలు కక్షపూరిత రాజకీయాలను వీడలేదన్నారు. రామకృష్ణ మృతికి పోలీసుల



నిర్లక్ష్య వైఖరే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పని చేసిన పోలీసు అధికారులు ఇప్పటికీ ఉదాసీనంగా వ్యవహరించడమే ఇలాంటి ఘటనలకు కారణమన్నారు. ప్రశాంతమైన ఈ ప్రాంతాలలో కక్షపూరితమైన ఫ్యాక్షన్ రాజకీయాలు తగదని హితవు పలికారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిర్లక్ష్య వైఖరి చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకొనేలా ముఖ్యమంత్రికి తెలియజేస్తామని పేర్కొన్నారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్ర, తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, పుంగనూరు,మదనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిట్టని వారికి తానెప్పుడూ మోనార్కనే-ఎమ్మెల్యే థామస్

**- పరిశ్రమలు తీసుకురావాలన్నదే తన తపన**

**- ముఖ్యమంత్రి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అన్న, తానన్నా గిట్టని వారికి తానెప్పుడు మోనార్కగానే ఉంటానని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ అన్నారు.చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువ తను ఆదుకోవాలన్నదే తన తపన అని ఎమ్మెల్యే అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయలేదని, తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గానికి పరిశ్రమలతో పాటు అభివృద్ధి చేయాలన్నదే తన తపనగా ఎంచుకున్నానని, దీనికి తోడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలు అండగా ఉన్నాయని ఆయన అన్నారు. 9 నెలల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని నియోజక వర్గానికి రప్పించి నియోజకవర్గానికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించడం జరిగిందన్నారు. పరిశ్రమలు కావాలని, యువతను ఆదుకోవాలని ముఖ్యమంత్రికి వివరించడంతో సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎంపిక చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో నాసిరకమైన మద్యాన్ని



తాగి నియోజకవర్గంలోని ప్రజలు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ముఖ్యమంత్రి పెనుమూరులో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించా మన్నారు. 9 నెలల కాలంలో కుప్పం తరహాలో గంగాధర నెల్లూరులో అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో తాను సఫలీకృతులైనట్లు ఎమ్మెల్యే వివరించారు. గంగాధర నెల్లూరును అభివృద్ధి బాటలో పరుగులు పెట్టించాలన్నదే తన తపనగా ఎంచుకొని పనిచేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. తన పనితీరు పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంచి అభిప్రాయం ఉందని ఆయన అన్నారు. కొంతమంది చోటా నాయకులు తనను ఎన్నికల సమయంలో ఓడించాలని ఎన్నో కుతంత్రాలు పన్నారని, వీటన్నిటిని ప్రజలు తిప్పి కొట్టడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో తన విజయానికి నియోజకవర్గ ప్రజలు కృషి చేశారని, అటువంటి ప్రజలకు తాను సేవ చేయాలన్నది తన అభిమతమన్నారు.తనపై అసత్య ప్రచారాలు చేయడానికి పూనుకున్న వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పనున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్దే తన లక్ష్యంగా ఎంచుకొని పనిచేస్తున్నానని ఆయన అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక తనను విమర్శించే వారి పట్ల ప్రజలే తగిన బుద్ధి చెప్పనున్నట్లు ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉంటూ, తెలుగుదేశం పార్టీని భ్రష్టు పట్టించాలని చూస్తున్న కొన్ని చీడపురుగులను అధిష్టానంతో చర్చించి ఏరివేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



## ప్లాస్టిక్ వాడితే రూ.20వేల జరిమానా

**: ఎమ్మెల్యే కురుగొండ్ల**

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరిలో “స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ “ అనే కార్యక్రమం వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సింగిల్ యుస్ ప్లాస్టిక్ బ్యాన్ చేయుటకై శ్రీ పోలేరమ్మ ఆర్చ్ సెంటర్ నుంచి స్టేట్ బ్యాంక్ సెంటర్ వరకు ప్రతి షాపుల యజమానులకు మరియు వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ,అదేవిధంగా మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేయించారు.షాప్ యజమానులకు ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ వాడుకూడదని సూచించారు ఒకవేళ ఎవరైనా వాడితే వాళ్లకి 20 వేల రూపాయలు జరిమానా విధించబడిన అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు, రాష్ట్ర, తిరుపతి పార్లమెంట్, నియోజకవర్గం కమిటీ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఛైర్ పర్సన్, పట్టణ, రూరల్ మండలాల కమిటీ సభ్యులు మున్సిపల్ కమిషనర్, యువత, ఐటీడీపి, యూనిట్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జేడీ

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన, జాయింట్ డైరెక్టర్, డాక్టర్ అనిల్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు , కాన్పులగది, ఔషధ నిలుపుగది, రక్త పరీక్షలు గదిని, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బందులకు, సర్వీసుల గురించి క్రుప్తంగా వివరించడం జరిగినది. మండల ప్రజలకి వడదెబ్బ తగలకుండా తగుజాగ్రత్తలు, ఇవ్వమని ప్రతి గ్రామంలో ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచమని, తెలిపారు, గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, కొత్తగా విధులలో చేరిన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, బాల సూర్యనారాయణని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి, డాక్టర్ సంధ్య, బాల సూర్యనారాయణ,హెల్త్ సూపర్వైజర్, విజయ సిబ్బందులు పాల్గొన్నారు.





## శివయ్య సేవలో ఎమ్మెల్యే ఈశ్వర

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనంకు భారతీయ జనతా పార్టీ ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వర రావు విచ్చేశారు. వారికి భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ అయిన కోలా ఆనంద్ సూచనలు మేరకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రాఘవ నాయుడు కుప్పం హరీష్ రెడ్డి. భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు సజ్జ హరీష్ , పి ఆర్ఓ సాయి, శ్రీకాళహస్తి రూరల్ మండలాధ్యక్షుల వెంకటేష్, శ్రీకాళహస్తి పట్టణ జనరల్ సెక్రెటరీ కటికం చంద్రశేఖర్, సక్క హరీష్. రవి రాయల్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

**- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సమష్టిగా విజయవంతం చేద్దాం : డీఆర్ఓ**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా సచివాలయ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని డిఆర్ఓ కె.మోహన్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయం ప్రాంగణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో డిఆర్ఓ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమ నిర్వహణలో భాగంగా జిల్లా సచివాలయ ప్రాంగణంలో గల జ్యోతి రావు పులే భవన్, వివేకానంద భవన్, అంబేద్కర్ భవన్ లలో గల కార్యాలయాలను, పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. కార్యాలయాల లోని ఫైల్ లను సక్రమంగా అమర్చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా డి ఆర్ ఓ సిబ్బందితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ బ్యాగుల వాడకం శాశ్వతంగా మానేద్దాం: ఎంపీ దగ్గుమళ్ల

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఆరోగ్యకర జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ కవర్ల స్థానంలో కాటన్ బ్యాగులు వాడాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు పిలుపునిచ్చారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహ కూడలి వద్ద సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి చక్రధర్ బాబు, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జి.విద్యాధరి, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత మానవ హారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు మాట్లాడుతూలి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాల న్నారు. రోజువారీ అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్ల స్థానంలో కాటన్ బ్యాగులు ఉపయోగించాలని కోరారు. ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేదించాలన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. రోడ్లపై వ్యర్థాలు వేయరాదని, చెత్త కనిపిస్తే డస్ట్ బిన్‌లో వేయాలని కోరారు. స్వచ్ఛ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించడం ద్వారా మన దేశం పాశ్చాత్య దేశాలు లాగా శుభ్రంగా ఉంటుందన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన గాలి, నీరు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. జిల్లా ప్రత్యేక అధికారి చక్రధర్ బాబు మాట్లాడుతూలి వేస్ట్ మేనేజ్మెంట్‌లో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. చెత్త నుండి విజయ వంతంగా సంపద ను తయారు చేస్తున్నామని, వ్యర్థాల నుండి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లు నడుస్తున్నాయన్నారు. రాజమండ్రి, నెల్లూరు, చిత్తూరు క్లస్టర్లలోనూ వ్యర్థాల నుండి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం పురపాలక, విద్యుత్ శాఖ లు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. రీయూజ్ మేనేజ్మెంట్ పకడ్బందీగా అమలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చిత్తూరు జిల్లా వనరుల పరంగాను, పర్యావరణ పరంగాను ఎంతో కీలకమైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేస్తూ స్వర్ణాంధ్ర సాధన దిశగా ముందడుగు వేస్తు న్నట్లు చెప్పారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జి.విద్యాధరి మాట్లాడుతూ ప్రజ లు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛత కోసం ప్రతి పౌరుడు కలిసి రావాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా శుభ్రత పై ప్రత్యేక దృష్టి సాధించాలని, జిల్లాను స్వచ్ఛ చిత్తూరుగా మార్చాలన్నారు. కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. మహిళలకు కాటన్ బ్యాగులను పంపిణీ చేశారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని, కాటన్ బ్యాగులు వాడాలని దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, నగర పాలక పారిశుద్ధ్య కార్మికులు, వార్డు కార్యదర్శులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ వాడకాన్ని మానేయాలి

### – చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరు మానేయాలని...ప్రకృతిని నాశనం చేయొద్దని మన భవిష్యత్తును కాపాడుకోవాలని పర్యా వరణ పరిరక్షణ మన బాధ్యత అనే సంకల్పంతో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్య దర్శి మోహన్‌రాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం చిత్తూరు రూరల్ మండలం పాలూరు గ్రామపంచాయతీలోని పాలం తోపు గ్రామంలో అధికారులు, గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులతో కలసి గ్రామంలోని వీధుల వెంబడి డ్రైనేజ్ ప్లాస్టిక్, పరిసరాల శుభ్రత గురించి గ్రామంలోని ప్రజలకు తెలియ జేశారు. రోడ్డు పక్కన పరిసర ప్రాంతంలోని ప్లాస్టిక్, చెత్తను శుభ్రం చేశారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంపై గ్రామస్తులు, అధికారులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో పాలూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి గిరిజ, పచ్చనపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత, పాలూరు గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ జగదీష్, రేషన్ షాప్ డీలర్ భవా ని, వెంకటేష్, గోవింద రాజులు, రవి, గ్రీన్ అంభసిడర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఏపీఎస్ ఎసిఎస్ ఉద్యోగులు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్య అధికారి డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఏపీఎస్ ఏ సి ఎస్. ఉద్యోగులు నిర్వహించారు శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని బంగారుపాళ్యం ఆసుపత్రి నందు ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా ఆసుపత్రి పరిసరాలను ఏపీఎస్ఏసిఎస్ ఉద్యోగులైన కౌన్సిలర్ డి బాబు మరియు ల్యాబ్ టెక్నీషియన్ జై చంద్ర పాల్గొని శుబ్రం చేశారు ఆసుపత్రి వ్యర్థాలను మరియు చెత్తను తొలగించి శుభ్రపరిచారు ఆసుపత్రి పరిశుభ్రత విషయంలో తమ వంతు సహకారం అందిస్తామని మరియు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాధ్యతగా పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు ప్రాథమిక సిబ్బంది ఎస్ టి ఎస్ శివకుమార్ ఎస్టిఎల్ఎస్ ప్రకాష్ ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా దర్బార్ ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయం ప్రజా దర్బార్‌లో శనివారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు స్వీకరిం చారు. పలు ఫిర్యాదులు, వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. సమస్యల పరి ష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో అందిన వినతులను ఆన్ లైన్లో నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపారు. ప్రతి శనివారం శాసనసభ్యుల వారి కార్యాలయం నుండి అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. ఫిర్యా దులను నిర్ణీత సమయంలో పరిష్కరించా లని కమిషనర్ అధికారులను ఆదేశించా రు. శనివారం నాటి కార్యక్రమంలో మొత్తం 41 వినతులు అందాయి. కార్య క్రమంలో చిత్తూరు రూరల్ ఎంపీడీవో శ్రీనివాసులు, గుడిపాల ఎంపీడీవో శివరాజ్, తహసిల్దార్ జయంతి, రూరల్ డీటీ నరేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కాణిపాకం గణనాథుని సేవలో ప్రముఖులు

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వ రసిద్ధి వినాయకస్వామిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై లక్ష్మణ రావు, చిత్తూరు జిల్లా ప్రత్యేక అధికారి కె వి ఎస్ చక్రధర్ బాబు, చిత్తూరు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ విద్యాధరి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ హర్షవర్ధన్, వంటి పలువురు ప్రముఖులు కుటుంబ సమేతంగా శనివారం ఉదయం వేరు వేరుగా దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్ర కారం రాజగోపురం వద్ద ఆలయ ఈవో కె పెంచలకిషోర్, ఎఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఈవో కె పెంచల కిషోర్ చేతులు మీదగా మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఈఓ రవీంద్ర బాబు, ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి టెంపుల్ ఇన్ స్పెక్టర్ ,ఐరాల మండల తహిశీల్దార్ మహేష్ బాబు, కాణిపాకం. ఎస్ ఐ ధరణి ధర, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పదో తరగతి పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

- మార్చి 17 నుండి ఏప్రిల్ 01 వ తేది వరకు ఎస్ ఎస్ సి పరీక్షల నిర్వహణ
- జిల్లా వ్యాప్తంగా 118 పరీక్షా కేంద్రాలలో ఎస్ ఎస్ సి రెగ్యులర్, 20 పరీక్షా కేంద్రాలలో ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ
- పరీక్షలకు హాజరు కానున్న 22,413 మంది విద్యార్థులు
- మాల్ ప్రాక్టీసుకు పాల్పడితే కఠిన చర్యలు
- పరీక్షా సమయంలో విద్యార్థులకు అందుబాటులో ఏ పి ఎస్ ఆర్ టి సి బస్సు సౌకర్యం
- సమస్యాత్మక కేంద్రాలలో సి సి కెమెరాల ఏర్పాటు

– డి ఆర్ ఓ మోహన్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మార్చి 17 నుండి ఏప్రిల్ 01 వరకు ఎస్ ఎస్ సి, ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాల యం లోని డిఆర్ఓ ఛాంబర్ నందు మార్చి 17 నుండి ప్రారం భం కానున్న 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై డిఆర్ఓ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విలేకరుల సమావేశానికి డిఈఓ వరలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 17 నుండి మార్చి 31 వరకు ఎస్ ఎస్ సి ఏప్రిల్ 01 వరకు ఓపెన్ స్కూల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఎస్ ఎస్ సి పరీక్షలకు 118 సెంటర్లలో 20,954 మంది రెగ్యులర్, 294 మంది ప్రైవేట్ విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. దీనితో పాటు 20 పరీక్షా కేంద్రాలలో 1,165 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులు మొత్తం 22,413 మంది హాజరుకానున్నారన్నారు. పరీక్ష ఉ.9.30 నుండి మ.12.30 జరుగుతుందని, ఓపెన్ స్కూల్ పరీక్షలు ఉ.9.30 నుండి మ.12.45 వరకు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు ఉ.9.30 లోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా ఏ పి ఎస్ ఆర్ టి సి ద్వారా బస్ ల ఏర్పాటు చేయడం జరిగిందని, హాల్ టికెట్ చూపించి కూడా బస్ సౌకర్యం పొందవచ్చునన్నారు. ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షా సమయంలో కేంద్రాల వద్ద 163 భారత న్యాయ సంహిత నియమాలు వర్తిస్తాయని, ఇందులో భాగంగా జిరాక్స్ సెంటర్లు మూసివేయడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాలలోకి విద్యార్థులు, ఇన్విజిలేటర్లు సహా ఎవరూ ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదన్నారు. మాల్ ప్రాక్టీసుకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని, పరీక్షా కేంద్రాన్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎస్ ఎస్ సి రెగ్యులర్ పరీక్షలకు సంబంధించి 8, ఓపెన్ స్కూల్ లకు సంబంధించి 5 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 40 సెంటర్లలో సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 37 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసి కస్టొడియల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. 11 సమస్యాత్మక సెంటర్ లను గుర్తించడం జరిగిందని, ఈ సెంటర్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అత్యవసర సహాయం కొరకు 9032185001 నెంబర్ కాల్ సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు.



## ప్రత్యేక అలంకరణలో వన వేణుగోపాలస్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపం లో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా శనివారం అలంకరించారు. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభి షేక పూజలు చేసి స్వామి వారిని దర్శించు కున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్య నిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.



## విద్యార్థులకు ఫ్యాడ్స్, పెన్నులు పంపిణీ

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** పదవ తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో పబ్లిక్ పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని మేయర్ ఎస్ అముద ఆకాంక్షించారు. జిజేఎం చారిటబుల్ ఫౌండేషన్, తానా సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వెయ్యి ఫ్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. శనివారం నగరంలోని వన్నియర్ బ్లాక్ లోని వరదప్పనాయుడు నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు మేయర్ తో కలిసి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పదో తరగతి చాలా కీలకమైందని.. మంచి మార్కులు సాధించడం ద్వారా ఉన్నత విద్యకు గట్టి పునాది పడుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శశికుమార్, ఎన్ఆర్ఐ లు పాంత్ర సునీల్, ఎం.రవితేజ, పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## బహిరంగ వేలం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని పురపాలక సంఘమునకు సంబంధించిన వారపు సంత దినసరి కూరగాయల మార్కెట్ బస్టాండ్ లోకి వచ్చే ప్రైవేటు వాహనదారుల నుండి ఫీజులు వసూళ్లు పుంగమ్మ చెరువు ట్యాంక్ వద్ద గల పబ్లిక్ యూరినల్స్ వసూలు కొరకు గుత్తపుద్వారాల బహిరంగ వేళము ఈనెల మూడవ తేదీ నిర్వహించగా పాటదారులు ఎక్కువమంది పాల్గొనక పోవడం వల్ల సదరువేలమును ఈ నెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని వేలంలో పాల్గొనేవారు 18వ తేదీ ఐదు గంటల లోపు సాల్వెన్సీ మరియు వేలం డిపాజిట్లు కార్యాలయంలో జమ చేయవలసిందిగా కమిషనర్ మధుసూదన రెడ్డి తెలిపారు.

## పంచాయితీ రాజ్ వింగ్స్ అధ్యక్షుడిగా పుట్టంరెడ్డి బాలారెడ్డి



**శ్రీకాళహస్తిరూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులుతో శ్రీ కాళహస్తి మండలం రామాపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ పుట్టం రెడ్డి బాలరెడ్డిని పంచాయితీ రాజ్ వింగ్స్‌కి అధ్యక్షుడిగా నియమించిన శుభ సందర్భంలో రామాపురం గ్రామంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## పలమనేరు ప్రింట్ మీడియా అధ్యక్షులుగా శ్యామ్ కుమార్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు ప్రింట్ మీడియా అధ్యక్షులుగా శ్యామ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈమేరకు పట్టణానికి చెందిన విలేకరులు శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అక్రిడేషన్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రింట్ మీడియా అసోసియేషన్ పలమనేరు నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షులుగా రఘునాథ రెడ్డి (ఆంధ్రజ్యోతి), అధ్యక్షులుగా పట్టణానికి చెందిన పి.శ్యామ్ కుమార్ (నేటి మనదేశం), ఉపాధ్యక్షులుగా ఆర్.రెడ్డప్ప (సంరక్షణ), ప్రధాన కార్యదర్శిగా ఎం. దిలీప్ కుమార్(వార్త), కోశాధికారిగా పి.సుబ్రహ్మణ్యం (విశాలాంధ్ర), లీగల్ అడ్వైజర్ రంజిత్ షా (ఆంధ్ర భూమి), కార్యవర్గ సభ్యులుగా సుబ్రహ్మణ్యం(సాక్షి), పి.మోహన్ (ఆంధ్రప్రభ), కె.అనిల్ కుమార్ యాదవ్ (సూర్య)ను ఎన్నుకొన్నట్లు సభ్యులు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా ఉంటూ నిజమైన జర్నలిజం విలువలను కాపాడతామన్నారు. జర్నలిస్టు పైన ఎవరైనా దాడులు చేస్తే చర్యలు చేపడతామన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన ముగ్గురు అరెస్ట్



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** జిల్లాఎస్పీ ఉత్తర్వులు మేరకు ఏర్పేడు సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో పూతలపట్టు నాయుడుపేట నేషనల్ హైవేలో ఏర్పేడు మండల పరిధి మేర్లపాక టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా మేర్లపాక వైపు నుండి ఏర్పేడు వైపుగా వ్యతిరేక దిశలో అక్రమ మార్గంలో నిర్లక్ష్యంగా మూడు స్కూటర్లు వస్తుండగా వాటిని ఆపి, ఇతరులకు హాని కలిగే విధంగా నడుపుట నేరమని, స్కూటర్లు నడిపిన ముగ్గురికి కౌన్సిలింగ్ ఇచ్చి, వారు నడిపిన స్కూటర్లను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కోర్టు నందు హాజరు పరిచినట్లు సీఐ జయచంద్ర తెలిపారు.

## లబ్ధిదారులు ఎంపికకు ఇంటర్వ్యూలు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శనివారం లబ్ధిదారులు ఎంపికకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ కింద మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 30 మంది లబ్ధిదారుల కోసం ఇటీవల ఆన్ లైన్‌లో 289 మంది దర ఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో లబ్ధిదారులు ఎంపిక కోసం ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వ హించారు. ఎంపికైన లబ్ధిదారుల జాబితాను త్వరలో ప్రకటిస్తామని ఎంపీడీవో ప్రమీలరాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య పరిష్కరించండి : మున్సిపల్ చైర్ పర్సన్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు శనివారం 11 గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి అధ్య క్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. కౌన్సిలర్లు ప్రధానంగా గతంలో తెలిపిన అంశాలు ఏవి పరిష్కరించారో తెలపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని తెలిపారు. జిలాని సర్కిల్ నందు కాలేజీ సమయంలో ఆకతాయిలు ఎక్కువగా స్కూటర్లపై తిరుగుతుంటారని కౌన్సిలర్ కిరణ్ తెలిపారు. అనంతరం రాధా బంగ్లా వెళ్లే దారి సమస్య పరిష్కరించాలని కౌన్సిలర్ శ్యాంసుందర్ రాజ్ తెలిపారు. అదేవిధంగా గబ్బిళ్ళ కోటూరు గ్రామం లో వీధిలైట్లు వెలగడం లేదని మహిళా కౌన్సిలర్ శారద తెలిపారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ వద్ద ఉన్న పార్కును కూడా అధ్వానం చేశారని సమావేశం కౌన్సిలర్ కోదండ రామయ్య తెలిపారు. అదే విధంగా మున్సిపాలిటీలో ఇల్ల నిర్మాణం చేపట్టాలంటే కమిషన్ ఎంత ఇవ్వాలో కౌన్సిలర్ మురళీకృష్ణ సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎం.బి.టీ రోడ్డు నుండి పెట్రోల్ బంక్ వరకు ఆక్రమణలు తొలగిం చాలని కౌన్సిలర్ డిమాండ్ చేశారు. పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు ఏజెన్సీ వారు ఎవరు సప్లై చేస్తున్నారో వారికి జరిమానా వేయాలన్నారు.




పట్టణంలో తాగినీటి సమస్య ఎక్కువగా ఉందని కౌన్సిలర్లు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను చేయాలని కౌన్సిలర్ బిఆర్సి కుమార్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా పట్టణంలో 60 వేల జనాభా ఉంటే ఎలక్ట్రిషన్లు ఇద్దరూ వారికి హెల్పర్లు ఇద్దరు ఉన్నారని వారికి మరి కొంతమందిని ఇవ్వాల ని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అజెండాలోని అంశా లన్నిటికీ కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అరణియార్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆదిమూలం, తుడా కమిషనర్ పరిశీలన

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో పిచ్చాటూరు అరణియార్ పర్యాటక అభివృద్ధి పనులలో భాగంగా నిర్మిస్తున్న వ్యూ టవర్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తుడా కమీషనర్ రెడ్డి మౌర్య ఐ.ఏ.ఎస్, ఇరిగేషన్ ఈఈ మదన గోపాల్ తదితరులు పరిశీలించారు.

## విజయంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరం లోని స్థానిక సుందర రాజపురం నందు గల విజయం బిజినెస్ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే చిత్తూరు, విజయం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎంబీఏ, ఎంసీఏ 2022-24 బ్యాచ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డేను శనివారం ఘనంగ్గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గ్రావిటా ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ వి శర్మ, విజయం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ తేజోమూర్తి, అకడమిక్ డైరెక్టర్, డాక్టర్ శైలజామూర్తి, గౌరవ అతిథిగా విజయం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జీవరత్నం నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ వి శర్మమ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రపంచం లో అనుకూలత నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులు సవాళ్లను స్వీకరించి, వారి కెరీర్‌లో రాణించడా నికి వారి జ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని ఆయన ప్రోత్సహించారు. అనంతరం డాక్టర్ తేజోమూర్తి మాట్లాడుతూ విద్యా నైపుణ్యం సమగ్ర అభివృద్ధికి సంస్థ యొక్క నిబద్ధతను వివరించారు. ఆయన గ్రాడ్యుయేట్లను అభినందించారు. వారి వృత్తిపరమైన ప్రయాణాలలో సమగ్రత, పట్టుదలను నిలబెట్టుకోవాలని వారిని కోరారు. డాక్టర్ శైలజమూర్తి మాట్లాడుతూ భవిష్యత్ నాయకులను రూపొందిం చడంలో ఉన్నత విద్య పాత్ర గురించి తెలియ చేసారు. అధ్యాపకులు విద్యార్థుల అంకితభావం విజయాలను ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో డిగ్రీల ప్రదానం, అత్యుత్తమ విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపులు పూర్వ విద్యార్థుల నుండి స్ఫూర్తిదాయకమైన ప్రశంసలు చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీల ప్రదానం, విద్యా వేత్తలను సత్క రించడం పూర్వ విద్యార్థుల నుండి స్ఫూర్తిదాయకమైన సమగ్రత, బాధ్యత యొక్క విలువలను బలోపేతం చేస్తూ గ్రాడ్యుయేషన్ ప్రమాణం పూర్తి చేశారు.

## గాయపడిన వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని డ్రైవర్స్ కాలనీలో నివాసం ఉంటున్న వైఎస్సార్సీపీ నాయకుడు బాబు అతని భార్య వార్డు కౌన్సిలర్ విజయ కుమారుడు దిల్లీప్ లపై అదే కాలనీకి చెందిన పచ్చ కూటమి వారు మరికొంతమంది కలిసి వేట కొడవళ్లతో,కట్టెలు,రాడ్డు లతో దాడి చేసి, లారీ క్రిందకు తోసేస్తాము అని ఈడ్చుకువెల్లి తీవ్రంగా గాయపరిచారు. మహిళ అని కూడా చూడకుండా ఆమె దుస్తులుచింపి,గొంతుపిసికి క్రూరంగా ప్రవర్తించి ఆమె చేయి విరిచి నేడు ఆసుపత్రి నందు వైసీపీ నేత బాబుని, వార్డు కౌన్సిలర్ విజయని పరామర్శించిన వైఎస్ఆర్ సీపీ పలమనేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులందరూ మీకు అండగా ఉంటరాని ధైర్యం చెప్పారు. అలాగే తన చరవాణీ ద్వారా జిల్లా ఎస్పీ గారిని దుండగులుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది. అనంతరం మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ విలేకరులతో మాట్లాడుతూ వైకాపా నాయకుల మీద కక్ష సాధింపులు కొనసాగుతున్నాయి. టిడిపి నాయకులు మీ గవర్నమెంట్ వచ్చిందని రెచ్చిపోయి దాడులకు దిగడం సరికాదు. అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా ప్రతి ఒక్కరికి వడ్డీ తో సహా చెల్లిస్తాం. అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న అధికారులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా హేమంత్ కుమార్ రెడ్డి, ప్రహల్లాద, ఎర్రబెల్లి శ్రీనివాసులు, ముజ్జు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 25 కన్నప్ప చిత్రం విడుదల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సినీ ఇండస్ట్రీ మంచు విష్ణు హీరోగా నటిం చిన కన్నప్ప చిత్రం ప్రీ రిలీజ్ ఏప్రిల్ 5 వతేదీ దుబాయ్ లో నిర్వహించారు. ఏప్రిల్ మూడవ వారంలో శ్రీకాళహస్తి పట్టణంలో కన్నప్ప చిత్రం ఈవెంట్ ను కోలాహాలంగా నిర్వహించిన అనంతరం ఏప్రిల్ 25వ తేదీన కన్నప్ప సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అన్ని భాష లలో విడుదల కాబోతుంది. అందులో భాగంగానే శనివారం ఉదయం రాజంపేట మండలం ఊటుకూరులో భక్త కన్నప్ప పుట్టిన ప్రాంతంలో వెలసి ఉన్న శివాలయాన్ని మంచు విష్ణు దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా మంచువిష్ణు మాట్లాడుతూ తిన్నడైన భక్త కన్నప్ప ఊటుకూరు ప్రాంతంలో జన్మించారన్నారు. అనంతరం శ్రీకాళహస్తి ప్రాంతానికి ఇచ్చేసిన కన్నప్ప శ్రీకాళహస్తీశ్వరా స్వామీ వారిని విశేషంగా పూజించి, బిల్వాపత్రాలతో మాంసాన్ని నిత్యం నైవేద్యంగా నివేదించి శివునికి ప్రథమ భక్తుడుగా పేరుగాంచిన తిన్నడు చివరిగా భక్త కన్నప్ప కొండ మీద వెలసినారు. కన్నప్ప స్వామికి మహా శివరాత్రి బ్రహ్మోత్సాల్లో తొలి పూజ అందుకొంటున్నారని విష్ణు తెలిపారు. విశిష్ట ప్రసిద్ధిగాం చిన కన్నప్ప చిత్రం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ మంచు ఫ్యామిలీని, చిత్రం యూనిట్ సభ్యులకు శివపార్వతులు మరియు ప్రత్యేకించి కన్నప్ప స్వామి ఆశీస్సులు మెం డుగా ఉండాలని మంచు విష్ణు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జనసేనా నాయకులు సునీల్ చక్రవర్తి, చితంశెట్టి రాజా రాయల్, సూర బిందు రాయల్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఆదిమూలం, తుడా కమిషనర్‌కు స్వాగతం పలికిన ఎన్ఆర్ఐ

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలానికి విచ్చేసిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తుడా కమిషనర్ మౌర్యని పూల బుకేతో స్వాగతం పలికిన ఎన్ఆర్ఐ ఆణిముత్యం నంద కిషోర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కరుణాకర్ నాయుడు మాజీ సర్పంచ్ దశరాథన్ జయశంకర్ రెడ్డి పుట్టయ్య నాగేళ్ల పవన్ తదితర్లు పాల్గొన్నారు.



## కాణిపాకంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం



**ఐరాల మేజర్‌న్యూస్** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ఆవరణలో శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనల మేరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా సిబ్బందితో స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది, ఆ తరువాత ర్యాలీగా దేవస్థానం అతిథి గృహం నుండి డార్మెటరీ హాల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది, బస్టాండు, డార్మెటరీ హాల్ ప్రాంతాల్లో పరిశుభ్రత నిర్వహించడం జరిగింది, హెూటల్లు, తోపుడు బండ్లు షాపుల వారితో ప్లాస్టిక్ కవర్ల వాడకాలపై ఇకపై నిషేధం విధించాలని దేవస్థానం ఈవో పెంచల కిషోర్ సూచించారు. తర్వాత ఆలయం వెలుపల ఉమ్మడి చిత్తూరు జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వం వారి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర జ్యూట్ బ్యాగులు భక్తులకు వితరణగా అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటనారాయణ, ఏఈఓలు ధనంజయ, ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ప్రసాద్, హరి మాధవరెడ్డి, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, రంగస్వామి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధునికి రూ.లక్ష విరాళం

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్‌కి 1,00116 రూపాయలను చిత్తూరుకి చెందిన తెనాలికి చెందిన రామచంద్ర రావు టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు చేతులు మీదకు నగదు రూపంలో అందజేశారు. ఈ విరాళ ధాత కుఆలయ సంప్రదాయ ప్రకారం.స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి



**తడ, మేజర్ న్యూస్:** స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో ఎన్ విజయకుమార్ కోరారు. శనివారం ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, ఎంపీపీ కే రఘురెడ్డి, సర్పంచులు కెలవి ఆర్మగం, శశి కుమార్ లు ర్యాలీగా బయలుదేరి తడ కూడలి వద్దకు చేరుకుని అక్కడ మానవహారం చేసి ఎంపీడీవో అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ పట్టణంలో అన్ని పరిసర ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ వాడడం నిషేధించాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని దీనివల్ల దోమలు ఉత్పత్తికి ఆవాసాలుగా మారుతాయని అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు మరియు ప్రభుత్వ మరియు పాఠశాలల విద్యార్థులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి 3 నుంచి నేటి వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు చీఫ్ సూపర్డెంట్ స్వరూప రాణి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుతం వేసవిలో ఎక్కువ ఎండల కారణంగా ఇంటి వద్దనే సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రామాపురం గ్రామం వద్ద శుక్రవారం రాత్రి సమయంలో జాతీయ రహదారి పక్కన నిలబడి ఉన్న కె రవి (57) వ్యక్తిని నెల్లూరు నుండి చెన్నై వైపు వెళ్లే టి ఎన్ 18 ఏటి 5911 ఈచర్ లారీ ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గాయపడిన వ్యక్తిని ఎలాఊరు చెక్ పోస్ట్ వద్ద ఉన్న హాస్పటల్‌కు తీసుకు వెళ్లేసరికి గాయపడిన వ్యక్తి చనిపోయినట్లు డాక్టర్లు తెలపగా మృతుడి కుమారుడు తడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని లారీని అదుపులకు తీసుకొని అక్కడ పరిస్థితిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె కొండప్ప నాయుడు తెలిపారు.



## ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు అందరూ సహకరించాలి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు అందరూ సహకరించాలని తహశీల్దార్ వెంకటరమణ అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ ఆంధ్ర సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన ర్యాలీని తాసిల్దార్ కార్యాలయం నుండి రామచంద్రాపురం అంబేద్కర్ సర్కుల్ వరకు రెవిన్యూ, పంచాయతీరాజ్ పోలీస్ శాఖ, విద్యా శాఖల ఆధ్వర్యంలో కమ్మ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇందిరమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టి పరిసరాలను శుభ్రం చేయాలని పిలుపునిచ్చారు. మండల పోలీస్ ఎస్సై రామాంజనేయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వాడకలి నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రామచంద్రపురం లో దుకాణాలలో ప్లాస్టిక్ కవర్ల వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్లాస్టిక్ రహిత సమాజం కోసం దుకాణాలలో తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాష, సర్వేయర్ రమేష్ బాబు పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రజిని, వీఆర్వోలు గుణ భూషణ్ నాయుడు ,రాజశేఖర్ నరసింహులు, బాబు, వెంకటరమణ ,రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. దినేష్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ చేతుల మీదుగా చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరీ, సిహెచ్ఓ కాంతమ్మ, హెల్త్ సూపర్ వైజర్ పంకజ, ఎంఎల్ హెచ్‌పీలు, ఏయన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పౌర్ణమి పూజలు

**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట పంచాయతీ తోటకూరపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడిలో కదిరి పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా అభిషేకం, పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజకు అశేష భక్తులు అందరూ పాల్గొని పూజా కార్యక్రమం జయప్రదం చేశారు. అలాగే దేవస్థానం నిర్వాహకులు అన్న ప్రసాదలతో భక్తులను సత్కరించారు. ఇందులో గుడి నిర్మాతలు కుమార్ రాజు మణి రాజు, కుటుంబ సభ్యులకు పాల్గొన్నారు.



## సీజ్ చేసిన గ్రానైట్ వాహనాల జరిమానా విధింపు

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండలంలో అక్రమంగా గ్రానైట్ తరలింపును అడ్డుకున్న రాళ్ళ బూదుగూరు పోలీసులు. వివరాల మేరకు శాంతిపురం మండలంలో మార్చి 5వ తారీఖున కుప్పం రూరల్ సర్కిల్ సీఐ జే మల్లేష్ యాదవ్, రాళ్ళబూదుగూరు ఎస్ఐ ఐ.నరేష్ నేతృత్వంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసు సిబ్బంది శాంతిపురం మండలంలో ఆక్రమంగా తరలిస్తున్న నాలుగు గ్రానైట్ లారీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాల వివరాలను సంబంధిత శాఖలకు తెలియజేయడంతో సంబంధిత గనుల శాఖ అధికారులు రూ.9,92,066లు, విక్రయ పన్ను శాఖ అధికారులు రూ.3,00,000లు, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రూ.3,99,800లను ఆ నాలుగు వాహనాలకు జరిమానా విధించారు. జరిమానా సొమ్మును కట్టి అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ వాహనాలను శనివారం తీసుకు వెళ్లారు. మొత్తం జరిమానా రూపంలో 16,91,866 విధించారు. ఎవరైనా గ్రానైట్ ను అక్రమముగా తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, రాతి దిమ్మెల తరలింపుకు అవసరమైనటువంటి అన్ని పత్రాలు ఉంచుకొని గ్రానైట్ను తరలించాలని అని రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఐ. నరేష్ హెచ్చరించారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సమాగ్రి పంపిణీ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. శనివారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని ప్రభుత్వ గిరిజన సాంఘిక సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులకు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న సందర్భంగా వారికి మానవతాచే ఉచితంగా జామెంట్రీ బాక్స్, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, ప్యాడ్లు తదితర వస్తువులను ఎంఈఓ లు ఇందిరాదేవి, రంగనాథ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ హరిబాబు, మానవతా ప్రతినిధులు భార్గవ, మాధవ నాయుడు, సుకుమార్ రాజు, వేణుగోపాల్, పద్మనాభం తదితరులు మాట్లాడుతూ చిన్నతనం నుంచే సేవా దృక్పథంతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ప్రతి విద్యార్థి అభివృద్ధి సుసాధ్యమన్నారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి విద్యా ప్రగతి చెంది కన్న తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలన్నారు. పరీక్షలు ఎలా రాయాలో అవగాహన కల్పించారు. జరగబోయే పరీక్షల్లో 550 పైగా మార్కులు తెచ్చుకున్న ప్రతి విద్యార్థికి మానవతాచే నగదు బహుమతిని అందజేస్తామని ఆ సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. విద్యార్థి దశ నుంచి ఐకమత్యంతో కుల, మత, వర్ణ,వర్గ విభేదాలు లేకుండా సోదర భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## చెప్పిన పని చేయరు.. విన్నవించిన సమస్యలు పరిష్కరించరు

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** ప్రజా ప్రతినిధులు అంటే అధికారులకు ఎందుకు అంత అలుసు చెప్పిన పని చెయ్యరు విన్నవించిన సమస్యలు పరిష్కరించరు అలాంటప్పుడు ఎందుకు సభలో సమావేశాలు నిర్వహించడం అంటూ గుంజార్లపల్లి సర్పంచ్ విజయరామ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మండల సచివాలయం లో ఎంపీపీ వసుంధర అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అభివృద్ధిపై అన్ని శాఖలపై చర్చ జరిగింది. ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులన్నీ యంత్రాల ద్వారా చేస్తున్నారని కెనమాకులపల్లె సర్పంచ్ ఏవి జయరాం ఉపాధి హామీ సిబ్బంది ప్రశ్నించారు. అలాగే వివిధ శాఖలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసుందర కోదండ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ సరస్వతి, స్థానిక సర్పంచ్ ఏవి జయరాం, ఎంపీడీవో కుమార్, తాసిల్దార్, శివయ్య అగ్రికల్చర్ ఆఫీసర్ అపోజి మెడికల్ ఆఫీసర్లు వంశీకృష్ణ ప్రసాద్ అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శ

**కేవిబిపురం, మేజర్‌న్యూస్:** మండలం వగత్తూరు గ్రామంలో టిడిపి మండల మాజీ అధ్యక్షులు ఏ బాలకృష్ణారెడ్డి సతీమణి ఏ జయలక్ష్మి శుక్రవారం మరణించారు. అలాగే పిచ్చాటూరు టీచర్స్ కాలనీకి చెందిన ఈశ్వర్ అనే యువకుడు హఠాన్మరణం చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం ఉదయం 9 గంటలకు వగత్తూరు గ్రామానికి చేరుకొని జయలక్ష్మి భౌతిక కాయానికి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పిచ్చాటూరు టీచర్స్ కాలనీ లోని ఈశ్వర్ స్వగృహానికి చేరుకొని మృతుని భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ తల్లిదండ్రులను పరామర్శించి, మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ప్రభుత్వం తరపున రావలసిన అన్ని సహాయ, సహకారాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇలంగోవన్ రెడ్డి, అరణియార్ ఆయకట్ట చైర్మన్ రవి రెడ్డి, కేవీబీ పురం మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**జిల్లా ఇన్‌చార్జ్ ప్రత్యేక అధికారి కోన శశిధర్**

**చేయి చేయి కలుపుకొని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ దిశగా కృషి చేద్దాం**

**కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**

**నగర పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలి**

**నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నందు నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వఛాంద్ర కార్యక్రమంలో విద్యాశాఖ కమిషనర్ జిల్లా ఇన్చార్జి అధికారి కోనశశిధర్, జిల్లా కలెక్టర్ డాఎస్.వెంకటేశ్వర్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎస్వీ యూనివర్సిటీ విసిలు ప్రొ.ఉమ, అప్పారావులు పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని తెలిపారు. శుభ్రతపై ప్రతి ఒక్కరిలోను మార్పు అనేది రావాలన్నారు. సమాజంలో ఏ మార్పు తీసుకొని రావాలన్నా పారిశుద్ధం, స్వచ్ఛంద, అవినీతి నిర్మూలనకు అయిన అధికారులు, ప్రజలు భాగస్వామ్యంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరికీ, తమ తల్లిదండ్రులకి స్వచ్ఛత పైన అవగాహన కల్పించాలి అని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ శాఖలు, పాఠశాలలు, రైల్వేస్టేషన్, బస్టాండ్ ఇతర ప్రదేశాల్లో ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుతుంది అని తెలిపారు. శుభ్రత మీద ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలనేది స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఇంటి పరిసరాలు, ప్రభుత్వ స్థలాల్లో స్వచ్ఛంద కార్యక్రమాన్ని పాటించాలనే పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ కాన్సెప్ట్‌ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకొని ముందుకు తీసుకెళ్లాలని పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్‌ని ప్రతి ఇంటి, పరిసరాలలో వాడకుండా చూడాలని, దంపు చేయకుండ, సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ని కొనకుండా ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ మనం తీర్చిదిద్దాలని, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తిరుపతి నగరపాలక కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి పొడి, తడి చెత్త సేకరణ వేరువేరుగా సేకరించాలని తెలిపారు. తూకివాకంలో తడి, పొడి ప్రాసెసింగ్ ప్లాంట్స్ ఉన్నాయన్నారు. గతంలో తిరుపతి లోని చెత్తను రామాపురంలో 25 ఎకరాలలో డంపింగ్ చేసేవారన్నారు. నగరంలో ఎక్కడ కూడా 24 గంటలు చెత్త కుప్పలు నిల్వ ఉండకూడదదన్నారు. ప్రతి ఇంటికి చెత్త సేకరణ కోసం వాహనాలు వస్తున్నాయని చెత్తను వేరుచేసి వారికి ఇవ్వాలని తెలిపారు. నగర పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగించకుండా తగుచర్యలు చేపడుతున్నామన్నారు. శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం, ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్లు ప్రొ.ఉమ, అప్పారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ సమాజంలో విధ్వంసం సృష్టిస్తుందని, ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా నిషేధించేందుకు కృషి చేయాలన్నారు. ప్రపంచంలో ప్రధాన రుగ్మత అయిన క్యాన్సర్ ప్లాస్టిక్ వాడకం ద్వారా వస్తుందని, సమాజంలో ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని విద్యార్థులు సంబంధిత అధికారులతో కలిసి జెండా ఊపి ఎన్టీఆర్ స్టేడియం నుండి ర్యాలీగా టౌన్ క్లబ్‌సర్కిల్ వరకు వెళ్లారు. అనంతరం న్యూ బాలాజీ కాలనీలో తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన (రెడ్యూస్ రీ యూజ్ రీసైకిల్) సెంటర్‌ను జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్యలతో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మహిళా విశ్వవిద్యాలయం, ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్లు రజిని, భూపతి నాయుడు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## వైసీపీ నాయకుని చేతిలో టీడీపీ కార్యకర్త హత్య..!

(మొదటిపేజీ తరువాయి)

కూడా విరగ్గొట్టారని తెలిపారు ఈ విషయాలన్నీ పుంగనూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసాడని తెలిపారు. ప్రస్తుతం రామకృష్ణ మృత




దేహం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**ఆసుపత్రి ఎదుట టీడీపీ నాయకుల ధర్నా...** మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొనిధర్నా టీడీపీ నాయకులు పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ రామచంద్రారెడ్డి పలమనేరు ఎం.ఎల్.ఎఅమనాద్ రెడ్డి దోమ్మలపాటి రమేష్ శ్రీరామ్ చిన్నబాబు పుంగనూరుటిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు నిర్వహించారు.

### సీఐ, కానిస్టేబుల్ సస్పెండ్ : డీఎస్పీ

**పోలీసు వలయంలో కృష్ణాపురం**



మండలంలోని చంద్రమాకులపల్లి పంచాయతీ కృష్ణాపురంకు చెందిన వైఎస్ఆర్‌సీపీ కార్యకర్త వెంకటరమణ కత్తి దాడిలో టీడీపీ కార్యకర్త రామకృష్ణ హత్యకు గురవడంతో గతంలో రామకృష్ణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని పోలీసులు సరిగా స్పందించలేదని టీడీపీ నాయకులు ధర్నా చేశారు. దీంతో అధికారుల ఆదేశానుసారం డీఎస్పీ ప్రభాకర్ పుంగనూరు సిఐ శ్రీనివాసులు, కానిస్టేబుల్ సుబ్రమణ్యంలను సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన విలేకరులకు తెలిపారు గ్రామంలో ఎటువంటి గొడవలు జరగకుండా పోలీస్ వలయం ఏర్పాటు చేస్తామన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



ఇన్చార్జి అధికారిగా ఎం.టి.కృష్ణబాబుని నియమించడం జరిగిందనీ అన్నారు. జిల్లా ఇన్చార్జి అధికారిగా జిల్లా అభివృద్ధికి అన్ని విధాలుగా సపోర్టింగ్ చేస్తామని తెలిపారు. ప్రతి శాఖ వారు వారికి సంబంధించిన లక్ష్యాలు సాధించుటకు కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై జిల్లా అధికారికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, టైం లైన్ నిర్దేశించుకొని వాటి లక్ష్య సాధన దిశలో చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో కలెక్టర్ నేతృత్వంలో అన్ని శాఖలు నిబద్ధతతో, లక్ష్య సాధన దిశగా పనితీరు ఉండాలని, జిల్లాలో మంచి టీమ్ ఉందని తెలిపారు. వ్యవసాయం, ఉద్యాన వన శాఖలు రైతులకు వారు వేసే పంటలపై అవగాహన కల్పించి సదరు పంటలు మన జిల్లా, రాష్ట్ర అవసరాలకు ఉపయోగపడుతూ మన రాష్ట్ర జిఎస్డిపి వృద్ధికి కూడా దోహదపడేలా ప్రణాళికలు ఉండేలా చూసుకోవాలని సూచనలు చేశారు. తిరుపతి పవిత్రమైన జిల్లా ఇన్చార్జి అధికారిగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నారని జిల్లా జి ఎస్ డి పి గ్రోత్ రేటు పెంపొందించడం ఉద్యోగాల కల్పన వంటివి ముఖ్యంగా దృష్టి సారించాల్సిన అంశాలని తెలిపారు. ప్రతి బడి బయట ఉన్న బడి ఈడు పిల్లవాడు పాఠశాలలో నమోదు అయ్యేలా చూడాలని ప్రతి విద్యార్థిని ట్రాక్ చేసి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థి కారణాలను విశ్లేషించి వారికి తగిన బ్రిడ్జి ఎడ్యుకేషన్ లేదా వృత్తి నైపుణ్యం పెంపుదల కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని దానికి అనుగుణంగా ప్రణాళికలు ఉండాలని, ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేసి పర్యవేక్షించాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ నందు ఐటిఐ పాలిటెక్నిక్ విద్యార్థులకు పలు అవకాశాలు జర్మన్ ఇటలీ వంటి ఇతర దేశాలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని జర్మన్ లాంగ్వేజ్ వచ్చిన వారికి ఆటోమోటివ్ రంగంలో మంచి రెమ్యూనరేషన్‌తో ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. డిమాండ్ ఉన్న రంగాలను గుర్తించి వాటిలో యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించినట్లు అవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎప్పుడూ చెబుతున్నట్లుగా ప్రపంచంలో ఎక్కడ వెళ్లినా కూడా అక్కడ మన తెలుగువారు వృత్తి నైపుణ్యం కలిగిన స్కిల్డ్ పర్సన్స్ ఉండాలనే ఆకాంక్షకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా లక్ష్య సాధన దిశగా అంది పుచ్చుకోవాలన్నారు. జిల్లాలో కలెక్టర్ పనితీరు, విజన్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బాగా ఉన్నదని, జిల్లాలోని అధికారులు చక్కగా పనిచేసి జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉండేలా కలిసికట్టుగా సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో అమలు అవుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జిల్లా ఇంచార్జి అధికారికి వివరించారు. ముఖ్యమంత్రి మార్గదర్శనంలో తిరుపతి జిల్లాలో జిఎస్డిపి గ్రోత్ రేట్ 16శాతం పైగా సాధించే దిశలో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని తెలిపారు. రెవెన్యూ అంశాలపై కలెక్టర్ వివరిస్తూ పలు ఫిర్యాదులు భూసంబందిత అంశాలు ఉన్నాయని, పీజీఆర్ఎస్, ఆన్లైన్ తదితర మార్గాల ద్వారా అందిన వాటి పరిష్కారానికి రెగ్యులర్‌గా పీజీఆర్ఎస్ నిర్వహణ, ప్రతివారం సమీక్ష నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటు న్నామని, రెవెన్యూ సదస్సులను నిర్వహించడం ద్వారా పలు రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారం అక్కడికక్కడే చేయడం జరుగగా మరికొన్ని పరిష్కార దిశలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో చేపట్టిన కొనసాగుతున్న పలు నేషనల్ హై వేస్, రైల్వే, పరిశ్రమలు తదితర అభివృద్ధి పనులకు చేపట్టిన భూసేకరణ వంటి అంశాలు తెలిపారు. అలాగే సిబిఐసి, విసిఐసి, క్రిసిటీ ఇండస్ట్రియల్ కారిడార్, నాయుడుపేట మాంబట్టు, మేనకూరు సెజ్ వంటి పలు అంశాల పురోగతి మరియు జిఎస్డిపి పురోగతి అంశాలను తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనే కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే ముఖ్యమంత్రి నినాదంకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో పర్యాటక అతిథ్య రంగానికి ఎంతో పుష్కల అవకాశాలు ఉన్నాయని ఆ దిశలో మైస్, స్పిరిచువల్, బీచ్ తదితర పర్యాటక, ఆతిథ్య రంగ అభివృద్ధి ప్రణాళికలు రచించుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. విశాల సముద్ర తీరం మన జిల్లాలో ఉండడం ద్వారా పర్యాటక రంగానికి అవకాశాలు బాగా ఉన్నాయని ఇలా పలు శాఖల పురోగతిని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో తిరుపతి, కాళహస్తి, సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారులు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## వైకాపా నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా పఠాన్ ఫరీద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా శ్రీకాళహస్తి పట్టణం 18వ వార్డుకి చెందిన పఠాన్ ఫరీద్ ను ఎంపిక చేసినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం తెలిపింది. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వైయస్సార్ యువసేనలో పనిచేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించినప్పటి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేసిన అనుభవం ఉంది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేశారు. ఇతను పార్టీకి అందించిన సేవలను గుర్తుపెట్టుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా పఠాన్ ఫరీద్ ని ఎంపిక చేయాలని పార్టీ కేంద్ర కార్యాలయానికి సిఫారసు చేశారు. ఈ నేపథ్యంలో పఠాన్ ఫరీద్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు ప్రకటన వెలువబడింది. ఈ సందర్భంగా పఠాన్ ఫరీద్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా తమ ఎంపికకు కారకులైన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు భూమన్ కరుణాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దెల గురుమూర్తి లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పఠాన్ పరీద్ ను అభినందించారు.

## పర్యావరణ పరిశుభ్రత మనందరి బాధ్యత



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో, ప్రైవేట్ విద్యాసంస్థలు, జిల్లా విద్యా శిక్షణ సంస్థ, వేణుగోపాల స్వామి ఆలయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రతపై అందరూ అవగాహన కలిగి ఉండడమే లక్ష్యమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ంలో కమ్యూనిటీ ఏజెంట్లు ప్రోత్సహించడం పరిశుభ్రమైన వాతావరణ ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ కాలుష్యం ప్రభావాన్ని తగ్గించడం పర్యాటకులకు పెట్టుబడిదారులకు ఆహ్వానించేలా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం లక్ష్యంగా కృషి చేస్తున్నమన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పారిశుద్ధ్యని తొలగించే, స్థానిక వేణుగోపాలస్వామి వద్ద స్థానిక సర్పంచి ధనంజయవర్మ ఉపసర్పంచ్ శాంతి శేషాద్రి ఆలయ అధికారి కుమార్, సచివాలయాల్లో ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ పారిశుధ్య పనులు నిర్వహించి. మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జిఈఒపిఆర్డి నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది హరిత రాయబార్లు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన నగరి డిఎస్పి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పెరుగుతున్న వేసవి ఎండల దృష్ట్యా నగరి డిఎస్పీ సయ్యద్ మొహమ్మద్ అజీజ్ కార్వేటినగరం పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రం ప్రారంభించి ,ప్రజలకు మజ్జిక, చల్లని నీరు అందించడమైనది. అదేవిదంగా కార్వేటినగరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడడం ద్వారా ఎండల నుండి ఉపసమనం పొందవచ్చు అను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం ఎస్సై రాజ్ కుమార్, మరియు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం టపాసుల గోడౌన్‌ను తనికీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రవి యాదవ్, వాసుదేవ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక విజ్ఞాన ప్రదర్శన



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల నందు సాంకేతిక విజ్ఞాన ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వివిధ విభాగాల 1,2,3 సంవత్సర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను ప్రదర్శిం చారు. విద్యార్థులు తమ ఆలోచనకు పదును పెట్టి నూతన ఆవిష్కరణలను తమ ఆచార్యుల సహాయముతో చేశారు. ఈ కార్యక్రమమును సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్రా బాబు ప్రారంభిస్తూ విద్యార్థులు ఆధునిక సాంకేతికను పెంపొందించుకొని తమ లక్ష్యాలను సాధించా లని తెలిపారు. అనంతరం చైర్మన్ సునీల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ నమూనా ను ప్రద ర్శించడం వలన శోధన ప్రేరణ భాగస్వామ్యం లాంటి వివరాలను తెలుసుకోవడానికి చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల లక్ష సాధనకు ఒక వేదిక అని డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. వివిధ స్థానిక పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనను సందర్శించారు. వివిధ విభాగాధిపతులు విద్యార్థులు కళాశాల ఆచార్యులు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించి కార్యక్రమం విజయవంతం చేశారు.

## పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే కేఆర్ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** పేదలంటే పంచప్రాణాలుగా భావించే కె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి మరోసారి తన గొప్ప మనస్సును చాటుకున్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆయన కేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేసేందుకు ముందుకు వచ్చారు. శనివారం పెళ్ళకూరు మండలం శిరసనం బేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి చదివే విద్యార్థులందరికీ విద్యా స్టేషనరీ అందించి పరీక్షలకు అవసరమైనటువంటి విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. కేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ పేద బడుగు బలహీనవర్గాలకు సంబంధించిన విద్యార్థులకు కొండంత అండగా నిలుస్తూ వస్తున్న వేలూరు కళ్యాణ్ రెడ్డి తన స్వగ్రామమైన శిరసనం బేడు గ్రామంలోని పేద కుటుంబాల విద్యార్థులను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఎంతమంది విద్యార్థులు ప్రథమ స్థానంలో మార్పులు సాధించిన వారందరికీ ఈ బహుమతులు అందిస్తానని తెలిపారు. పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఏకైక లక్ష్యంగా కె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగానికి అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, హైస్కూళ్లను ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. అదే క్రమంలో విద్యార్థులకు అవసరమైనటువంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందించే సహకారంతోపాటు తమ ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా నిలవడం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదివి శాస్త్ర సాంకేతిక నిపుణులుగా, వైద్యులుగా, ఇంజనీర్లుగా, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠాలు చెప్పే గురువులు, జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరిచిపోకుండా క్రమశిక్షణతో ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని సూచించారు. కేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యా స్టేషనరీ అందుకున్న విద్యార్థులంతా కూడా కె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వేలూరు కళ్యాణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించండి




**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ భాగస్వామ్యంతో శనివారము స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగముగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధముపై అవగాహన సదస్సు, ర్యాలీ, ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అవగాహన సదస్సులో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకము ప్రతి ఒక్కరూ నిషేదించాలని తెలియజేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణ మీద పోస్టర్లు తయారుచేసిన విద్యార్థులు చక్రధర్, భాను ప్రకాష్ లను ప్రిన్సిపాల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల పరిసరాలలో ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్లు తొలగించారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో డెమో నిర్వహించారు. అనంతరము ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి విద్యార్థులు అధ్యాపకులు అందరి చేత ప్లాస్టిక్ రహిత సమాజం కోసం తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, జోగి ప్రసాద్, బాబు, ఈశ్వర రెడ్డి,భార్గవి, మీనా, ఆఫీసు సిబ్బంది రాజా, తేజోవతి, మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రంలో రైతులకు స్కిల్ లెఫ్ట్ ట్రైనింగ్

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** రైతు సేవ కేంద్రం నందు ఏడు మంది ఆర్ఎస్కే సిబ్బందికి అలాగే ఏడు మంది ప్రోగ్రెసివ్ రైతులకు స్కిల్ అప్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హేమలత మాట్లాడుతూ, వాతావరణ సమాచారం గురించి అవగాహన కల్పించడం తద్వారా వాతావరణానికి అనుగుణంగా వ్యవసాయ పనులు చేపట్టడం వివిధ మార్కెట్లలో వివిధ పంటలలో ధరల పోలిక గురించి తెలుసుకొని మంచి మార్కెట్ ఉన్న పంటలు ఎంచుకోవడం, మార్కెట్లలో అదేవిధంగా ఏ సమయంలో అయితే ఎక్కువ ధర ఉంటుంది ఆ సమయంలో అమ్ముకునే విధంగా తెలియజేయడం జరిగింది, డిజిటల్ చెల్లింపులు ఏ విధంగా చేసుకోవాలి దాని యొక్క ఉపయోగాలు మరియు దాన్ని సరిగ్గా వాడకపోతే జరిగే నష్టాల గురించి తెలిపి అలాగే రైతులందరూ తోటి రైతులతో వాట్సాప్ గ్రూప్ ఎలా నిర్వహణ చేయాలి? అలా చేయడం ద్వారా అవసరమైన సమాచారాన్ని రైతులందరికీ తక్కువ సమయంలో తెలియజేయవచ్చు అని అదే విధంగా వివిధ ప్రభుత్వ పథకాలు అర్హతలు ఏంటి ఎవరు బెనిఫిట్ పొందగలరు, అలాగే గూగుల్ మరియు యూట్యూబ్ లలో రైతులకు అవసరమైన వివిధ వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో ఉండే నూతన సాంకేతిక యాజమాన్య పద్ధతులు మరియు వివిధ రకాల పథకాల గురించి సులభంగా తెలుసుకోవచ్చు అని ,ఒకవేళ అక్కడ టైప్ చేయలేకపోతే మైక్ ఆప్షన్ ఉపయోగించి మన నోటి ద్వారా చదవడం ద్వారా మనం మనకు కావాల్సిన సమాచారాన్ని యూట్యూబ్లో కానీ గూగుల్లో గాని తెలుసుకునే విధంగా వివిధ రకాల యాప్ల అయినా అగ్రి సెంట్రల్, ప్లాంటిక్స్ యాప్, నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం ,ద్వారా ఏ పంటలు ఎప్పుడు ఏ విధంగా విత్తనం వేసినప్పటి నుంచి పంట కోత కోసే వరకు అధిక దిగుబడినిచ్చేటటువంటి నూతన యాజమాన్య పద్ధతులు మార్కెటింగ్ వివరాలు కూడా పూర్తిగా తెలుసుకోవచ్చని రైతులకు తెలియజేయడం జరిగింది. రైతులకి సమాచారాన్ని అందించే యూట్యూబ్ ఛానల్స్ అయినటువంటి పాడిపంటలు, రైతు నేస్తం, అన్నదాత, రైతుబడి వంటి ఛానల్స్ ద్వారా వాళ్ళకి అవసరమైన సమాచారం వ్యవసాయం మరియు అనుబంధ శాఖలకు సంబంధించి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు, ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న రైతులు సిబ్బంది వాళ్ల గ్రామాల్లో ఉన్నటువంటి తోటి రైతులకు కూడా తెలియజేసి తద్వారా మిగతా రైతులు కూడా శిక్షణ ఇవ్వాలని ఇలా చేయడం ద్వారా అందరూ రైతులు కూడా వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో ఉండేటటువంటి పథకాలు నాణ్యమైన, అధిక దిగుబడి ఇచ్చేటటువంటి నూతన వంగడాలు మరియు సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి, అధిక లాభాలు పొందడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతు శిక్షణ ఆర్ఎస్కేవమోహన్ ఆర్ఎస్కే సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు అలాగే వ్యవసాయ వ్యవసాయానికి సంబంధించి ఎటువంటి పథకాలు ఉన్నాయని వాటి వివరాలు కూడా తెలియజేయడం జరిగింది.



## శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం బహుదూరు పేట కంటా వీధి వద్ద జనసేన నాయకులు, నక్కసాయి వారి మిత్ర బృందం అధ్యర్యంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు కూటమి నాయకులు జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శిగా యుగంధర్ రెడ్డి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శిగా రాచపల్లి యుగంధర్ రెడ్డి



ని నియమిస్తూ వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం ఉత్తర్వులను జారీ చేసింది. రొంపిచెర్ల మండలంలోని పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీ, మేకలవారి పల్లె కు చెందిన రాచపల్లి యుగంధర్ రెడ్డి గతంలో రాష్ట్ర ఐటీ వింగ్ సంయుక్త కార్యదర్శి గా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు కృషి చేస్తూ ఉన్నారు. దీంతో గుర్తించిన పార్టీ అధిష్టానం అతనికి రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శి గా అవకాశాన్ని కల్పించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శిగా తన నియామకానికి సహకరించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

## తగ్గువారి పల్లి పంచాయతీలో సంత వేలం ద్వారా 4,79,000 వేల రూపాయలు ఆదాయం



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని తగ్గువారి పల్లి సచివాలయంలో శనివారం నిర్వహించిన సంత వేలం పాట స్థానిక సర్పంచి వాణి ప్రియ, పంచాయితీ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గత 2024వ సంవత్సరం నిర్వహించిన సంత వేలం నేటితో ముగియడంతో, కొత్త టెండర్లతో ఒక సంవత్సరానికి గాను శనివారం ఉదయం 10:30 గంటలకు వేలంపాట నిర్వహించారు. గత సంవత్సరం 5 లక్షల 5 వేల రూపాయలు పాడగా, 2025 వ సంవత్సరానికి గాను రమేష్ బాబు 4 లక్షల 79 వేల రూపాయలకు దక్కించుకున్నారు. వేలంపాటలో స్థానిక తగ్గువారి పల్లెకు చెందిన మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు, స్థానికులు సోమశేఖర్, జాకీర్ తో పాటు పదిమంది పాల్గొన్నారు. స్థానిక సర్పంచి వాణి ప్రియ మాట్లాడుతూ, వేలంపాట ద్వారా వచ్చిన డబ్బులతో పంచాయతీ అభివృద్ధి కోసం వెచ్చిస్తామని తెలిపారు.

## శివయ్య సేవలో దేవాంగ సంఘం నేతలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం శ్రీశైల శ్రీనివాస ఉమా రామలింగేశ్వర నిత్య అన్నదాన దేవాంగ సత్రం కమిటీ అధ్యక్షులు బొమ్మన దుర్గాప్రసాద్ పెద్ద కుమారుడు అశ్విని కుమార్ స్వర్ణ రేఖ మరియు దుర్గాప్రసాద్ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు విచ్చేశారు. వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువజన విభాగ అధ్యక్షులు పులి రామచంద్ర ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి దర్శనం చేయించారు. ఆలయ దేవస్థాన వేద పండితులచే వేద ఆశీర్వచనం కల్పించడం జరిగింది.

## రేణిగుంటలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం రేణిగుంట గ్రామపంచాయతీ సర్పంచ్ నగేష్, ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి మనీ అధ్యక్షుతన చేపట్టారు. ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడం పంచాయతీ కార్యాలయం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మనీ మాట్లాడుతూ ప్రజలందరూ చుట్టుపక్కల ఉండే పరిసర ప్రాంతాలంతా పరిశుభ్రంగా ఉంచడమే కార్యక్రమం యొక్క లక్ష్యం అని తెలిపారు. అనంతరం సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ పంచాయతీ ప్రతి పౌరుడు 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగస్వామి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో 'న్యూ ఇయర్...క్లీన్ స్టార్ట్' అని అమలు చేశారు. అలాగే కాలుష్యం లేని పర్యావరణం, ఘన వ్యర్థాల సక్రమ నిర్వహణ, స్వచ్ఛమైన నీటి వనరులు, ఇళ్లు, అపార్టుమెంట్లు, కాలనీ, గ్రామాలు అన్నీ పరిశుభ్రంగా ఉండేలా అక్కడి వారిని భాగస్వాముల్ని చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వామ పక్ష పార్టీ నాయకులు, గ్రామ సచివాల సిబ్బంది పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో పనిచేయు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించండి

– కార్మికులపై తెస్తున్న రాజకీయ ఒత్తిడిలను ఆపాలి
– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు డిమాండ్




**నగరి, మేజర్ న్యూస్:** చిత్తూరు పట్టణ పరిధిలోని ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో వంట చేయు కార్మికుల విస్తృత సమావేశం యూనియన్ అధ్యక్షురాలు జయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథుగా ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు, చిత్తూరు పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర ,వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి పాల్గొని మాట్లాడుతూ ,ప్రభుత్వ పాఠశాలలో పనిచేయు మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు సుమారు ఇరవై సంవత్సరాలుగా మహిళా కార్మికులు పనిచేయు చున్నారు .వారికి సరైన జీతాలు లేకపోయినా వంట చేసి పిల్లలకు పెడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రతి సారి కార్మికులను మార్చాలి అనుకోవడం, స్థానిక చోట మోట నాయకులు రోజురోజుకు కొన్ని సెంటర్లలో కార్మికులను మార్చాలి అనుకోవడం తప్పని అన్నారు. కార్మికుల పై రాజకీయ ఒత్తిళ్లు నుంచి కాపాడాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాపిత ఉద్యామం చేపడతామని అన్నారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రభుత్వ పాఠశాలలో వంట చేయు కార్మికులను జీతాలు పెంచుతాము, అని చెప్పి పది నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలను నిత్యవసర ధరలు పెరుగుతున్నకొద్ది, పిల్లలకి ఇచ్చే మెస్ డబ్బులు 30 రూపాయలకు పెంచి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. గత ప్రభుత్వం ఉద్యోగ కార్మికులకు అన్యాయం చేసినందువలన ఈరోజు అందరూ కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మహిళా కార్మికులపై పని నుంచి నిలిపివేస్తామని ఒత్తిడి తీసుకొస్తూ బలవంతంగా పేరెంట్స్ కమిటీ మీటింగ్ పెట్టి తీసేస్తామని బెదిరించడాన్ని మానుకోవాలి. ఈరోజు ఉద్యోగ కార్మికులు ప్రజలందరూ పెద్ద ఎత్తున తెలుగుదేశం ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం వలన అధికారం చేపట్టడం జరిగింది. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వమే ఉచిత సిలిండర్ ఇప్పించాలని వంట సామాగ్రిలను ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్ క్రింద ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ,ప్రతి నెల 7000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులకు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేయ ఆయామ్ములు లకు ఉద్యోగ భద్రత కల్పించి వారిని ఆదుకునే విధంగా స్థానిక అధికారులకు సూచనలు ఇవ్వాలని కోరారు. అధికారులు ఒత్తిళ్లకు లొంగకుండా కార్మికులను కొనసాగించాలని ఏఐటియుసి కోరుతున్నది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏ ఐ టి యు సి జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు, ఐఐటిసి పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి ,ఏఐటిసి నాయకులు మనీ, లత ఆంధ్రప్రదేశ్ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం కార్మికుల యూనియన్ నాయకులు రాజేశ్వరి ,రాణి, సెల్వి, సుశీల, సుమ, మహాలక్ష్మి ,ఢిల్లీ భాయ్, సరస్వతి, ఆ.ప్ర. మధ్యాహ్న భోజన పథకం యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం అని పర్యావరణానికి హానికలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని మానే ద్దాం అన నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా విద్యార్థులకు తెలియజేశారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని పీఎం .శ్రీ . జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కార్యక్రమం కల్పించారు. నాయుడుపేట మున్సిపల్ కమిషనర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణను




ప్రతీఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను విద్యార్థలకు వివరించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని మరుగుదొడ్ల వినియోగం చేయాలన్నారు. దోమలకు ఆవాస కేంద్రాలైన మురుగుంటలు చెత్తాచెదారాన్ని లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దోమల నివారణ ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఉందన్నారు. కలుషితం అవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నదని, చిన్నతనం నుంచే విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించడం కాలుష్య నివారణ, ప్లాస్టిక్ నివారణ, మొక్కలను పెంచడం, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనార్థాలు ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల , ప్లాస్టిక్ కాల్చడం వల్ల వచ్చే వ్యాధులను గురించి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**పూతలపట్టు మేజర్ న్యూస్ :** మండలంలోని పి కొత్తకోట పంచాయతీలో వేము ఇంజనీరింగ్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలను వేము కాలేజ్ అధినేత చంద్రశేఖర్ నాయుడు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు చంద్రగిరి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళి మోహన్ హాజరయ్యారు. వీరికి కళాశాల యాజమాన్య%శీ% ఘన స్వాగతం పలికారు. వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యేలు నాని , కె.మురళి మరియు ఎంపీ దగ్గు మల్ల ప్రసాద్ రావు వీక్షించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాల దేవాలయం లాంటిదని, క్రమశిక్షణతో భక్తి శ్రద్ధలతో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ బాగుపడడానికి మూల కారకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కళాశాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా వారందరూ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర పై ర్యాలీ

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండల కేంద్రంలో ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ప్రతినెలా 3వ శనివారం ఎంపీడీవో కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు "స్వచ్ఛంద్ర –స్వర్ణ ఆంధ్ర " పై ర్యాలీ ఈవో పి ఆర్ డి శ్రీనివాసులు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం సింగల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలుగు అనర్దాలు గురించి తెలుపుతూ, ప్లాస్టిక్ నిషేధం లో ప్రజల భాగ్యస్వామ్యం కావాలని మార్కెట్ వీధిలో అన్నీ షాపు యజమానులకు తెలుపుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు అందరు కృషి చేయాలని కోరడమైనది. తదుపరి ప్లాస్టిక్ నిషేధం, పారిశుద్ధ నిర్వహణ స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేయడమైనది. ఇంటింటా చెత్త సేకరణ గురించి తెలుపుతూ, ఇంటిలోని చెత్త వీధిలో వేయరాదని,గ్రామపారిశుధ సిబ్బంది కీ ఇంట్లో చెత్త ఇవ్వలని కోరడమైనది. అలాగే చెట్లు నాటి పర్యావరణం కాపాడాలి అని తెలిపారు.



ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ సుధాకర్ వ్యవసాయ అధికారి మధురవాణి ఏపిఎం సింగన్న సచివాలయం సిబ్బంది మండల సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం వీరపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో బాలాజీ శనివారం ఆకస్మికంగా చేశారు. ఇన్చార్జి హెడ్మాస్టర్ ముని లావణ్య పాల్గొన్నారు. 38 మంది విద్యార్థులకు గాను 38 మంది కూడా హాజరైనట్లు గుర్తించారు. భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## ప్రసన్న ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండపై గల



ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అనుమానితులు బాధితులతో రాజనాలబండ కిక్కిరిసిపోయింది. కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు సొమ్ము స్వాధీనం చేసుకున్న వారు స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రసన్న ఆంజనేయస్వామి లక్ష్మీనరసింహస్వామి విగ్రహాలకు పలు రకాల అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తతుకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంపై అసహనం

**గూడూరు, మేజర్‌న్యూస్:** అధికారులు సమాన్యుల సమస్యల పరిష్కారంలో అలక్ష్యం ప్రదర్శిస్తే సహించేది లేదని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ అధికారులను హెచ్చరించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో అధికారులు పేద ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రధానంగా రెవెన్యూ అధికారుల వ్యవహార శైలిపై ఆక్షేపించారు. పేద ప్రజలని డబ్బులకు వేధిస్తే సహించేది లేదన్నారు.



మీ కింద స్థాయి సిబ్బంది ఎంతెంత అవినీతికి పాల్పడుతున్నారో సాక్షాధారలు సేకరించి కలెక్టర్‌కి సంబంధిత మంత్రికి ఫిర్యాదు చేస్తా అన్నారు. మీపని సక్రమంగా చేస్తే నేను నిర్వహించే గ్రీవెన్స్‌లో ఇంత మంది పేద ప్రజలు న్యాయం కోసం ఎందుకు పడిగాపులు కాస్తారని ఇకనైనా మీ పద్ధతి మార్చుకోవాలన్నారు. ఇది ఒక్క శాఖ పనితీరు కాదని అందరూ పేదల సమస్యలపై చిత్త శుద్ధితో పని చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండలాధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కు పంపిణీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం ఆర్‌కెవిబి పేట పంచాయతీ రాజుల కండ్రిగకు చెందిన యుగంధర్‌కి ముఖ్యమంత్రి సహాయ నీది కింద రిలీఫ్ చెక్కు అందచేసిన ప్రభుత్వ విప్, జి.డి నెల్లూరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ థామస్ . ఈ కార్యక్రమంలో పాల్గొన్న చెంగల్రాయులు, ఢిల్లీ బాబు,సతీష్ రెడ్డి. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన కల్పించుకోవాలి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పోలీసులు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి, శ్రీకాళహస్తి పట్టణం సెట్ ఇన్స్పెక్టర్ డి గోపి. టూ టౌన్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ మహిళలు, చిన్నారులు భద్రత కోసం పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన శక్తి యాప్ పై శ్రీకాళహస్తి స్కిట్ నర్సింగ్ కాలేజీలో టూ టౌన్ సీఐ వెంకటేశులు శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు, ఆపదలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి అందులోని ఎస్ఓఎస్ ఆప్షన్ నొక్కితే 10 సెకండ్లలో ఆడియో, వీడియో రికార్డ్ అయి లొకేషన్‌తో సహా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందు తుందన్నారు. ప్రతి ఒక్కరూ యాప్ విని యోగించుకోవాలని తెలిపారు.







# జిల్లా ఈడిగ, గౌడ్ సంఘం ఆత్మీయ సమావేశం

### నూతన జిల్లా గౌరవ అధ్యక్షులుగా కె.గోపీనాథ్ గౌడ్

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని. వజ్రాల పురం బోయకొండ గంగమ్మ ఆలయ పరిధిలో శనివారం సాయంత్రం జరిగిన జిల్లా ఈడిగ గౌడ సంఘ ఆత్మీయ సమావేశం రాష్ట్ర కార్యదర్శి నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా గౌడ సంఘ గౌరవ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కే గోపి గౌడ్‌కు అమ్మవారి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనాన్ని కల్పించారు. తదుపరి రాత్రి 7 గంటలకు నిర్వహించిన సమావేశంలో గౌరవ అధ్యక్షులు గోపి మాట్లాడుతూ, గౌడ కులస్తులకు కేటాయించిన తొమ్మిది షాపుల్లో, రెండు షాపులు గౌడ కులస్తులు అమ్ముడుపోగా, దానిపై మార్చి 21వ తేదీన విజయ వాడ వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలవనున్నట్లు, దీనిపై జిల్లాలో ఎవరికి అన్యాయం జరగకుండా క్రమబద్ధీకరణ గౌడ కులస్తులకు న్యాయం జరిగే విధంగా పోరాడతామని గోపి తెలిపారు. అలాగే గౌడు కులుస్తులకు రాష్ట్రంలో, జిల్లాలో,మండలంలోని ఈడిగ గౌడ్ కులస్తులకు ఏ సమస్య ఉన్న నా వంతు సహాయం చేస్తామని







గోపి అన్నారు. రాష్ట్ర కార్యదర్శి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈడిగ కులస్తులకు 10% ఇవ్వడంతో దానిని ఏకంగా నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఈడిగ కులస్తులపై ఉన్నదని నాగరాజు గౌడ్ తెలిపారు. అధ్యక్షులు కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఈడిగ కులస్తులు 50లక్షల వరకు ఉన్నామని, జిల్లాలో ఏడల జిల్లా కులస్తులు కలిగి ఉన్నారని, మనమంతా ఏకతాటిపై నిలచి సమస్యలపై పోరాడి ప్రతి ఒక్క ఈడిగ సోదరులు రాబోయే రోజుల్లో ఓనర్లు కావాలని ఇదే మా కోరిక అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి మాజీ డైరెక్టర్,జిల్లా గౌరవ అధ్యక్షులు కే.గోపినాథ్ కు జిల్లా ఈడిగ కులస్తులు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగరాజుగౌడ్, జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అట్లూరు శ్రీనివాసులు గౌడ్, డైరెక్టర్లు మాజీ జడ్పిటిసి కళావతి మహేంద్ర గౌడ్, బొమ్మాయిపల్లి మాజీ సర్పంచ్ నీరజాక్షులు గౌడ్, నాయకులు మురళి,భూపతి, గుణశేఖర్, మొగిలప్ప, శివలింగయ్య, ప్రసాద్, చిరంజీవి తదితర జిల్లా మండల గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పాకాల మండలంలో పర్యటించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

### శ్రీవల్లి దేవసేన ఆలయ రహదారి అభివృద్ధి పనులు పరిశీలించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే పులివర్తి నాని

**పాకాల, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండల పరిధిలోని ఊట్లవారిపల్లిలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో జరుగుతున్న రహదారి, పలు అభివృద్ధి పనులను శనివారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు పరిశీలించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే పులివర్తి నానికి కుటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ప్రాంగణానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆలయ అధికారులు, అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి,పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు



చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు , ఎమ్మెల్యే పులివర్తి నాని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ రోడ్డును సుమారు 50 అడుగుల వెడల్పుతో 0.5కిలోమీటర్లు రోడ్డును 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంవత్సరాలు గడుస్తున్నా గుంతని పూడ్చని అధికారులు

### ఎంపీడీఓ కార్యాలయం కూత వేటు దూరంలో ఉన్న సమస్య అసలు ఈ గుంతను పూడ్చడానికి అధికారులకు వచ్చిన సమస్యేంటి

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** సంవత్సరాలు గడుస్తున్న తిరుపతి జిల్లా పిచ్చాటూరులోని ఓ సినిమా థియేటర్ సమీపంలో కొన్ని సంవత్సరాల క్రితం గుంత తవ్వడంతో సుమారు 5 గ్రామాలకు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నట్లు ప్రయాణికులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇబ్బందులు తప్పడం లేదంటున్న ప్రయాణికులు ప్రధాన రహదారిపై గుంత తవ్వడంతో పక్కన ఇరువైపులా ఉన్న కమ్మి, విద్యుత్ స్తంభాల మధ్య ప్రయాణం చేయడం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో ఊహించలేం. గతంలో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన విన్నవించినా పట్టించుకోవడం లేదంటున్న ప్రయాణికులు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చొరవతీసుకొని గుంతను పూడ్చాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. చూద్దాం మరి అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో అని ప్రజలు వాపోతున్నారు.



